జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 13 మార్చి 2026 | సంపుటి: 19 | 01 | పేజీలు: 15 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఫల్గుణం, తిథి: ద్వాదశి - 20:45:45 వరకు నక్షత్రం: పునర్వసు - 09:35:50 వరకు కరణం: బవ - 09:38:55 వరకు, బాల: వ - 20:45:45 వరకు పక్షం: శుక్ల యోగం: సౌభాగ్య - 17:01:49 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్

**స్పీకర్ నిర్ణయంతో ఏకీభవించిన సుప్రీం**

**తదుపరి విచారణ అవసరంలేదని వ్యాఖ్య**

న్యూఢిల్లీ,మార్చి12(ప్రజాజ్యోతి): తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ ఎట్టకేలకు

మిగతా1 2లో..

## 14నుంచి పదోతరగతి పరీక్షలు

**అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

**సకాలంలో సెంటర్లకు చేరుకోవాలని సూచన**

**ఐదు నిముషాల ఆలస్యానికి అనుమతి**

హైదరాబాద్,మార్చి12 (ప్రజాజ్యోతి): పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 14 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు అధికారులు

మిగతా 2లో..

# యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే

## అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం



- ఇరాన్‌పై దుందుడుకు చర్యలు అంగీకరించం
- ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం
- పరస్పరదాడులతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు
- రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
- మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు

టెహ్రాన్,మార్చి12(ప్రజాజ్యోతి): ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకు పడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన మిగతా 2లో..

## హార్మోజ్ జలసంధి మూసే ఉంచుతాం

- అమెరికాపై ప్రతీకార దాడులు ఆగవు
- పొరుగుదేశాలు అమెరికా స్థావరాలు మూసేయాలి
- ఇరాన్ కొత్తనేత మొజ్తబా ఖమేనీ తొలి ప్రకటన
- ప్రసారం చేసిన ఇరాన్ టెలివిజన్

టెహ్రాన్,మార్చి12(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చిన వేళ ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ సంచలన ప్రకటన విడుదల చేశారు. హోర్ముజ్ జలసంధిని మూసే ఉంచుతామని అన్నారు. హోర్ముజ్ జలసంధి మూసివేతను తన తండ్రి అయతొల్లా అల్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా అమెరికా-ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచే మిగతా 2లో..

## యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

- హర్మూజ్ జలసంధి నుంచి భారత్‌కు చమురు నౌక
- క్షేమంగా ముంబై తీరం చేరుకున్న షెన్‌లాంగ్
- ఇరాన్ పరోక్ష మద్దతుతో తొలి నౌక రాక
- ఇంధన భద్రతపై ఇరాన్‌తో చర్చిస్తున్నాం
- ఇప్పటికే ఇరాన్‌తో మంత్రి జైశంకర్ చర్చలు
- విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్




ముంబై,మార్చి12(ప్రజాజ్యోతి): పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఒక చమురు నౌక హర్మూజ్‌ను దాటి భారత్‌కు చేరుకుంది. ఎటువైపు నుంచి క్షిపణి దూసు కొస్తుందో తెలియని ఘర్షణ వాతావరణంలో జలసంధిని సురక్షితంగా దాటి, ముంబయి పోర్ట్‌కు చేరుకున్న తొలినౌక ఇదే కావడం విశేషం. అయితే హర్మూజ్ నుంచి రావడానికి ఇరాన్ పరోక్షంగా సహకరించిందని సమాచారం. మిగతా 2లో..

## దేశంలో గ్యాస్ సంక్షోభం

- కీలక సమావేశం నిర్వహించిన హోంశాఖ
- పరిస్థితులపై అధికారుల సమీక్ష
- గ్యాస్ కొరతపై విపక్షాల ఆందోళన
- పార్లమెంటు నుంచి బయటకు చేరిన నిరసనలు
- మకరద్వారం ముందు విపక్ష ఎంపిల నిరసన ప్రదర్శన




న్యూఢిల్లీ,మార్చి12(ప్రజాజ్యోతి): పశ్చిమాసియా సంక్షోభ నేపథ్యంలో దేశంలో వంటగ్యాసు (ఎల్‌పీజీ) ఏజెన్సీల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. ముఖ్యంగా వాణిజ్య సిలిండర్లను నల్లబజారులో కొనాల్సిన పరిస్థితి తలెత్తింది. నల్లబజారులో గ్యాస్ విక్రయాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్టు కేంద్రం ప్రకటించింది. ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. వాణిజ్య సిలిండర్ల సరఫరాను సమీక్షించేందుకు చమురు మంత్రిత్వశాఖ ఓ కమిటీని ఏర్పాటుచేసింది. బుక్ చేసిన రెండున్నర రోజుల వ్యవధిలో గృహ వినియోగదారులకు సిలిండర్ అందజేసే విధానాన్ని కొనసాగిస్తున్నా మని తెలిపింది. మిగతా 2లో..



# హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

## ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

## ఫ్యూచర్‌సిటిలో భూమి కేటాయిస్తామని ప్రకటన

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యం నుంచే తనకు సినిమాలు అంటే ఇష్టం ఇష్టమన్నారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ నగరానికి వచ్చినట్లే అని సీఎం వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజం కాబోతోందని వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని మిగతా 2లో..

## పేదవాడికి మెరుగైన వైద్యం అందాలి

- మానవత్వంవంతో కూడిన సేవగా ఉండాలి
- మెడికోవర్ ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కేవలం భవన నిర్మాణంతోనే సాధ్యం కాదు, మిగతా 12లో..

## యాదాద్రీశుడిని దర్శించుకున్న గవర్నర్

### గవర్నర్ శుక్లా దంపతులకు ఘన స్వాగతం

### దర్శనం చేయించి, వేదాశీర్వచనం ఇచ్చిన పండితులు

యాదాద్రి,మార్చి12(ప్రజాజ్యోతి): యాదగిరిగుట్టలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం గురువారం ఉదయం యాదగిరిగుట్టకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు.



## కాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం

**త్రుటిలో తప్పించుకున్న మాజీ ముఖ్యమంత్రి**

**తనది 20 ఏళ్ల పగ అన్న దుండగుడు**

జమ్ము,మార్చి12(ప్రజాజ్యోతి): జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం జరిగింది. ఓ వివాహ వేడుకలో నిందితుడు ఆయనపై కాల్పులకు

మిగతా 12లో..

## ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణకు ఐకాన్

**1000 కోట్లతో అభివృద్ధికి రూట్ మ్యాప్**

- నిధులు మంజూరు చేయడం అభినందనీయం
- రేవంత్ రెడ్డికి మంత్రి ఉత్తమ్ ప్రత్యేక ధన్యవాదాలు




హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్రానికి ప్రత్యేక ఐకాన్ గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అటువంటి విశ్వవిద్యాలయం మన రాష్ట్రంలో ఉండడం మనకెంతో గర్వకారణమని ఆయన చెప్పారు. ఇంతటి పేరెన్నికగన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని తాను కాంక్షిస్తున్నానని ఆయన చెప్పారు. గురువారం ఉదయం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ విభాగంలో ఆయన నిర్మాణ్-26 సాంకేతిక సదస్సును ప్రారంభించారు. సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1917 లో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్రానికి

మిగతా 12లో..

# త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో పోలీస్‌శాఖ కీలకపాత్ర



### పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం

### రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రూరల్ అగ్రి రీజియన్‌పై దృష్టి

### ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యంగా రాష్ట్రం ముందుకు పోతున్న క్రమంలో ఈ లక్ష్యసాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మొదట హోంశాఖ తదుపరి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుతో కలిసి పరిశ్రమలు, ఐటీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద సంఖ్యలో పెట్టుబడిదారులు మిగతా 2లో..

## 16నుంచి ఒంటిపూట బడులు

**ఉత్తర్వులు జారీచేసిన విద్యాశాఖ**

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు మార్చి 16 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల నుంచి

మిగతా 12లో..

# సంపాదకీయం

## ధాన్యం ఎగుమతి, దిగుమతులను సమీక్షించాలి !

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలతో ఎగుమతులు, దిగుమతులు ఆగిపోయాయి. ఓ రకంగా ఇది మనం సంక్షోభాన్ని సరిదిద్దుకునే సమయంగా భావించాలి. ఇప్పటికే ఇబ్బడిముబ్బడిగా ధాన్యాలు దిగుమతి చేసుకుంటున్నా భారత్ ఈ దశలో వీటిపై పునరాలోచన చేయాలి. దేశీయంగా పప్పు ధాన్యాలు, నూనె ధాన్యాలు విపరీతరంగా పండుతున్నా, రైతులకు కనీస మద్దతు ధరలు చెల్లించడం లేదు. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేయడం లేదు. తెలంగాణలో శనగ, మక్కజొన్నలకు డిమాండ్ లేకుండా పోయింది. శనగ కొనుగోళ్లపై స్పష్టత కరవైంది. రైతులు సాగుచేసిన శనగ పంటకు మద్దతు ధర అందించడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత కరువైంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శనగ పంటను నిల్వ ఉంచుకున్న రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారు. పంట పెట్టుబడి కోసం చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికి ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తుందని కొంతమంది రైతులు వాపోతున్నారు. ఈ దశలో దేశీయంగా ఆయా రాష్ట్రాల్లో పండుతున్న పంటలను కొనుగోలుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఆహార ధాన్యాలను కొనుగోలు చేసి, ప్రజలకు సరసమైన ధరల్లో అందించాలి. అదేవిధంగా దిగుమతులపై పూర్తి ఆంక్షలు విధించాలి. నూనెలు, పప్పులను దిగుమతి చేసుకోవడం తక్షణం ఆపాలి. గత కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, గ్రామీణ ప్రాంతానికి సంబంధించి మూడు పద్దులను అంటే రూ.60 వేల కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని సమాచారం.. ఈ సంవత్సరం అందుకు భిన్నంగా జరుగుతుందని ఆశించలేం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం బడ్జెట్లో ధరల స్థిరీకరణ కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కేంద్రం ఎఫ్‌సిఐ ద్వారా వివిధ రాష్ట్రాల నుంచి కొనాల్సిన కందులు, శనగలు, పెసలు, మొక్కజొన్నలు లాంటి 25 రకాల పంటలను కొనడానికి నిరాకరించింది. దేశంలోని 24 వేల స్థానిక మార్కెట్లు, 125 ప్రత్యేక మార్కెట్ల నిర్వహణను వదిలేయడం సరైనది కాదు. నిజానికి ధాన్యం సేకరణ, తిరిగి ప్రజలకు వాటిని ఆహార ధానా÷-యల రూపంలో చేరవేయడంలో పక్కా ప్రణాళిక లేకుండా పోయింది.ప్రైవేటు వ్యక్తులు కంపెనీలు, మార్కెట్లు పెట్టుకునేందుకు అనుమతించే బిల్లును గత ఫిబ్రవరిలో పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకుంది. గత రెండు సంవత్సరాలుగా వరి ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, ఉల్లిపాయలు, కోకో లాంటి పంటలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలకు కొనేవారే లేకుండా పోయారు. తక్కువ ధరలకు రైతులు అమ్ముకోవలసి వస్తున్నది. నిజానికి వ్యవసాయ విధానం సక్రమంగా ఉంటే, అనవసరపు దుబారా ఖర్చులు తగ్గించి, దేశీయంగా పంటలను ప్రోత్సహించి, ఉన్న పంటలను కొనుగోలు చేయాలి. అలాగే ప్రజలకు తక్కువ ధరలకు నిత్యాసవరాలు సరఫరా చేసే వ్యవస్థను రూపొందించాలి. దీంతో దేశంలో ఆకలి బాధతలు తగ్గడంతో పాటు, కొనుగోలు శక్తి కూడా పెరుగుతుంది. కానీ గొప్పలు చెబుతున్న బిజెపి నేతలు ఒక్కరు కూడా సమగ్ర వ్యవసాయ విధానంపై ఆలోచన చేయడం లేదు. పంటలు పండుతున్నా, సామాన్యులకు ధరలు అందడం లేదు. అలాగే ఇబ్బడి ముబ్బడిగా దిగుమతులు పెంచేస్తున్నారు. ఉన్న వ్యవసాయాన్ని నాశనం చేసే చట్టాలు చేయడం, పార్లమెంట్, అసెంబ్లీల్లో వ్యవసాయ ధరలు లేక రైతులు బాధపడుతున్నారని మొసలి కన్నీరు కార్చడం అలవాటైపోయింది. ఇకపోతే న కిలీ విత్తనాలు కూడా రైతులను నట్టేట ముంచుతున్నాయి. విత్తనాలు అమ్మిన కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు.కంపెనీ దగ్గర కొన్న విత్తనాలు సరిగ్గా మొలవకపోయినా, తగిన దిగబడి రాకపోయినా తర్వాత వ్యవసాయ సీజన్ లోపు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని 2001 విత్తన బిల్లులో ఉంది. కానీ ఈ తాజా బిల్లు ప్రకారం కంపెనీ విత్తనాలు రెండుసార్లు మొలవకపోయినా, సరైన దిగుబడులు రాకపోయినా ఆ రైతులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించనవసరం లేదు. మూడవసారి ఆ కంపెనీ విత్తనాలు విఫలమైతే ఆ కంపెనీ ప్రభుత్వానికి ఫెనాల్టీ చెల్లించాలని బిల్లులో ఉంది కానీ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేదు.పంటల బీమా చట్టం' కార్పొరేట్ కంపెనీలకు ధీమా కల్పిస్తున్నది కానీ రైతులకు కాదు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఆపరేషన్ గైడ్‌లైన్స్ మాత్రం వివరంగా ఉన్నాయి. ఆచరణలో ఈ పద్దు కింద ప్రతి సంవత్సరం కేటాయించే రూ.15 వేల కోట్లలో ఐదు వేల కోట్లు కూడా రైతులకు చేరడం లేదు. రూ.10 వేల కోట్లను కార్పొరేట్ బీమా కంపెనీలు మింగేస్తున్నాయి. వాతావరణం, క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంటేషన్‌లో ప్రైవేట్ కంపెనీల డేటాను వాడుతున్నారు. ప్రభుత్వ వ్యవసాయ బీమా కంపెనీలు డమ్మీలుగా మిగిలిపోతున్నాయి. ప్రైవేట్ కంపెనీదే పెత్తనం, వారే దోచేస్తున్నారు.వ్యవసాయానికి సంబంధించి పురుగు మందులలో అత్యంత దోపిడి జరుగుతున్నది. 100 రూపాయల మందుని వెయ్యి రూపాయలకు, 300 రుపాయలది 3 వేలకు అమ్ముతూ వ్యాపారస్తులు అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారు. దీనికి కారణం 'నూతన పురుగు మందుల విధానం'లో ఎం.ఆర్.పి విధానం పాటించాలని లేకపోవడమే. పురుగులను చంపడానికి ఆ ద్రావకంలో ఎంత శాతం ముందు ఉండాలో అది ఉండక పోయినా వ్యాపారస్థులను అడిగేవారు లేరు. ఇలాంటి సమస్యలన్నీ చర్చించాలి. ఇందుకు తగిన సమయం ఇదే. సమగ్ర వ్యవసాయ విధానం,ఎగుమతులు దిగుమతులపై చర్చించాలి. దేశీయ పంటలను పండించుకుని తినేలా వ్యవస్థీకృత పద్ధతిని తీసుకుని రావాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలపడుతుంది. మన రైతులు ఆనందంగా ఉంటారు.

## దేశంలో గ్యాస్ సంక్షోభం

మొదటిపేజీ తరువాయి..

వంటగ్యాసు సమస్యపై కేంద్ర ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన కీలక సమావేశం నిర్వహించింది. గృహ వినియోగదారులకే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలంది. ముంబయి, దిల్లీ, బెంగళూరు సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు 'తాత్కాలికంగా' మూతబడటం ప్రారంభమైంది. దేశంలో చమురు, ఎల్పీజీ నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్రం చెబుతున్నప్పటికీ.. పలు ప్రాంతాల్లో కొరత ఆందోళన కలిగిస్తోంది. హోటళ్లు ప్రత్యామ్నాయ ఇంధనంపై దృష్టి సారిస్తున్నాయి. ఆలయాలు, మఠాలపై సైతం వంటగ్యాసు కొరత ప్రభావం కనిపిస్తోంది. అయోధ్యలోని ప్రసిద్ధ అమావా ఆలయంలో 'రామ్ రసోయీ' అన్నదాన కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారు. మైక్రోవేవ్ అవెన్‌లు, ఇండక్షన్ ప్లేట్ల వాడకం ప్రారంభించాలని ఐఆర్‌సీటీసీ పశ్చిమ జోన్‌లోని కేటరింగ్ యూనిట్లను ఆదేశించింది. 'మోడీజి -ఎల్‌పిజి' అంటూ ప్రతిపక్షాలు గురువారం పార్లమెంటు ఎదుట ఆందోళన చేపట్టారు. కమరిషయల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరతపై మోడీ ప్రభుత్వం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎసి సహా పలువురు ఎంపిలు మకరద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. 'నామ్ నరేందర్, కామ్ సరెండర్', 'మోడీజి, ఎల్‌పిజి' అంటూ నినాదాలు చేశారు. ప్రియాంక వాద్రా గాంధీ సహా పలువురు మహిళా ఎంపిలు ఇటుకల పొయ్యిలను ప్రదర్శించారు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. పశ్చిమాసియా పరిస్థితులు, భారత్‌పై దాని ప్రభావంపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. ఎల్‌పిజి కొరతపై ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రధాని పేర్కొన్నారని, కానీ 'పూర్తి భిన్నమైన కారణాల'తో ఆయన తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఎద్దేవా చేశారు. ఎస్టీపిన్ ÷ల్స్, అదానీ కేసులపై ప్రధాని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పార్లమెంటుకు వచ్చేందుకు కూడా మోడీ భయపడుతున్నారని, బుధవారం పార్లమెంటులో ఆయన కుర్చీ ఖాళీగా ఉండటం అందరం చూశామని అన్నారు. ప్రజలకు ఆందోళన చెందవద్దని చెబుతున్నారని, కానీ ఆయన ఆందోళనకు గురవుతన్నారన్నది స్పష్టమౌతోందని అన్నారు. గ్యాస్‌పై అబద్ధాలాడుతున్న మోదీ సర్కారుగ్యాస్ కొరత విషయంలో కేంద్రం తీరుపై కాంగ్రెస్ మండిపడింది. వాస్తవాన్ని ప్రజలకు చెప్పకుండా మోదీ సర్కారు అబద్ధమాడుతోందని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. ఎల్‌పీజీ కొరతపై సభలో చర్చకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సభ్యులు పార్లమెంటు ముందు ప్రదర్శన నిర్వహించారు.

## హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

మొదటిపేజీ తరువాయి..

స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నామని.. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్‌బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తనకు సినిమాలపైన ఆసక్తి ఉందని.. తన బాల్యం నుంచి ఇప్పటి వరకు చిత్రరంగంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బాహుబలి, కల్కి, ఆర్ఆర్ఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. చెన్నైలో ఉన్న తెలుగు సినిమా రంగాన్ని నందమూరి తారక రామారావు , అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాద్‌కు తీసుకువచ్చారని గుర్తుచేశారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని పేర్కొన్నారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనేనని తాను గతంలోనే చెప్పానని ప్రస్తావించారు. ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకురావడానికి తాము ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటుందని.. తమ రాష్ట్రం అంటేనే వ్యాపారమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో పోలీస్‌శాఖ కీలకపాత్ర

మొదటిపేజీ తరువాయి..

వస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలు కీలకం అన్నారు. ఈ అంశంలో ఏ చిన్న పొరపాటుకు హోంశాఖ అధికారులు, సిబ్బంది అవకాశం ఇవ్వరాదని, ప్రతి కదలిక మీ కనుసన్నల్లో ఉండాలని సూచించారు. విధుల నిర్వహణ క్రమంలో హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. హైదరాబాద్ నగరం ప్రపంచంలో మేటి నగరంగా ఎదుగుతున్న క్రమంలో వేగంగా పలు సంస్కరణలు చేపడుతున్నామని ఇందులో భాగంగా పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. అదేవిధంగా నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర గణనీయంగా ఉంటుంది ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సీసీ కెమెరాల వినియోగాన్ని పెద్ద సంఖ్యలో చేపట్టాలని, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని చిన్న కదలికను సైతం వేను వెంటనే గుర్తించి నిఘాను పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాల వినియోగాన్ని పెంచాలని అందుకు అవసరమైన సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. 2047 త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా లక్ష సాధనలో పబ్లిక్, ప్రైవేట్ మోడల్ అనివార్యమని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని పరిశ్రమల శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ సమ ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. మైక్రో, స్మాల్, మీడియం ఇండస్ట్రీస్ లను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలనేది ప్రజా ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. రాష్ట్ర నలుమూలలోని యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి తో పాటు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉన్న రంగం అని తెలిపారు. జీసీసీలతో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, ఇదే వేగాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వ నుంచి ప్రోత్సాహం కల్పిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. డాటా సెంటర్లలో ఎఐ వినియోగాన్నిపెద్ద ఎత్తున చేపట్టాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సివి ఆనంద్, శశాంక డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్

మొదటిపేజీ తరువాయి..

ముగిసింది. రాష్ట్ర రాజకీయాల్లో కొన్నిరోజులుగా తీవ్ర కలకలం రేపిన ఈ కేసు విచారణను గురువారం నాడు సుప్రీంకోర్టు ముగించింది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గురువారం విచారణకు రాగా విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ అనంతరం ఉన్నత న్యాయస్థానం తుది తీర్పు వెలువరించింది . ఈ కేసును జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించగా.. స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ఇప్పటికే విచారణ జరిపి, తగిన నిర్ణయం తీసుకున్నారని ఆయన కోర్టుకు వివరించారు. దీంతో ఈ సమస్య సభాపతి కార్యాలయంలోనే ముగిసిందన్నారు. సింఘ్వీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ వ్యవహారంపై స్పీకర్ ఇప్పటికే తుది నిర్ణయం తీసుకున్నందున విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని భావించింది. దీంతో కోర్టు విచారణ ముగిసినట్లేనని వెల్లడించింది. స్పీకర్ ఆదేశాలను రెండు రోజుల్లో అధికారికంగా ప్రచురించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఆ తరువాత పిటిషనర్లకు కావాల్సిన డాక్యుమెంట్లను కూడా నాలుగు రోజుల్లో అందజేయాలని సూచించింది. దీంతో 10 మంది ఎమ్మెల్యేలకు సభాపతి క్లీన్ చిట్ ఇచ్చినట్లైంది. ఈ వ్యవహారంలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఊరట దక్కింది. అయితే పోరాడిన బిఆర్ఎస్‌కు మాత్రం న్యాయం దక్కలేదని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. స్పీకర్ తీర్పుపై ఇప్పటికే బిఆర్ఎస్ తన నిరసన తెలియచేసింది. స్పీకర్ తీర్పును సవాల్ చేస్తామన్న బిజెపికి కూడా ఈ తీర్పుతో ఇక అవకాశం లేనట్లుగానే భావించాలి.

## 14నుంచి పదోతరగతి పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు శనివారం ప్రారంభమై.. ఏప్రిల్ 16వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభం అవుతాయి. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. అయితే పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించబోరు. అంటే ఉదయం 9:35 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను పరీక్షకు అనుమతించబోరు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 సెంటర్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ బడుల్లో 1,582 సెంటర్లు, ప్రైవేట్ బడుల్లో 1,094 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ సారి 5,17,727 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. పరీక్షల సందర్భంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్క్వాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. తనిఖీలకు వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకెళ్లరాదు. వీరు తమ సెల్‌ఫోన్లను గది బయటే పెట్టాల్సి ఉంటుంది. ఎవరొచ్చినా తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. పరీక్షలు జరుగుతుండగానే మూల్యాంకనం కూడా ప్రారంభం అవుతంది. ఈ నెల 14 నుంచి పదో తరగతి పరీక్షలు జరుగనుండగా, ఏప్రిల్ 1 నుంచి జవాబపత్రాల మూల్యాంకనం జరుగనున్నది.

## యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతిచెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ (ఎసజీని) ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక మీడియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవా లని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ పూర్తిగా ఆపేయాలన్నారు. అలా జరగని పక్షంలో చావు తప్పదని హెచ్చరించారు. ఫిబ్రవరి 28వ తేదీ లాంటి దాడులు మరోసారి జరుగుతాయని చెప్పారు. ఇజ్రాయెల్ సాయంతో మొజ్తాబాను చంపేస్తామని తేల్చి చెప్పారు.

## హార్మోజ్ జలసంధి మూసే ఉంచుతాం

మొదటిపేజీ తరువాయి..

చర్యగా అభివర్ణించారు. ఆయన ప్రకటనను ఇరాన్ టెలివిజన్ ప్రసారం చేసింది. మొజ్తాబా మాత్రం కెమెరా ముందుకు రాలేదు. ఇరాన్ సుప్రీం నేతగా ఎన్నికైన తర్వాత ఆయన అధికారిక ప్రకటన విడుదల చేయడం ఇదే మొదటిసారి. మధ్యప్రాచ్యంలో శత్రులక్ష్యాలపై దాడులు కొనసాగిస్తామని కూడా మొజ్తాబా హెచ్చరించారు. అమెరికా స్థావరాలను మూసివేయాలని ఆయా దేశాలకు పిలుపునిచ్చారు. లేనిపక్షంలో దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ ప్రజలు చిందించిన రక్తం, ముఖ్యంగా మినాబ్‌లో జరిగిన పాఠశాల బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలకు ప్రతీకారం తీర్చుకునే విషయంలో వెనుకంజ వేసేది లేదన్నారు. యుద్ధంలో శత్రువులు కలిగించిన నష్టానికి ఇరాన్ పరిహారం కోరుతోందని మొజ్తాబా అన్నారు. పరిహారం చెల్లించని పక్షంలో అంతే మొత్తాన్ని వాళ్ల ఆస్తుల నుంచి తీసుకుంటుందని, అది సాధ్యం కాకుంటే అంతే మొత్తంలో ఆస్తులకు నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత కష్టకాలంలో దేశంలోని ప్రజలు, సంస్థలు కలిసికట్టుగా ఉండాలని, అమెరికా చెబుతున్న అబద్ధాలను తిప్పికొట్టాలని, జాతీయ సమైక్యతను చాటుకోవాలని కోరారు. ఇరాన్ అమరవీరుల ప్రతీకారం తీర్చుకుంటామని మెజ్తాబా ఖమేనీ ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రాంతంలోని అమెరికా స్థావరాలను మూసివేయాలని పిలుపునిచ్చారు.గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న సంఘర్షణ నేపథ్యంలో అమెరికా, హార్ముజ్ జలసంధిపై కఠినమైన వైఖరిని ప్రస్తావించారు.

## యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం



వెళ్లొచ్చని ఇరాన్ అనుమతిచ్చినట్లు వార్తలు రావడం ఊరటనిస్తోంది. దీనిని నడిపిన కెప్టెన్ కూడా ఇండియనే. లైబీరియా జెండాతో ఉన్న షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్ చమురు ట్యాంకర్ బుధవారం ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. మూడు రోజుల క్రితమే అది హర్మూజ్ ను దాటింది. తన ప్రయాణాన్ని ఎవరూ ట్రాక్ చేయకుండా చురుగ్గా వ్యవహరించింది. మార్చి ఒకటిన ఈ ట్యాంకర్ సౌదీ అరేబియా పోర్ట్ వద్ద చమురు లోడ్ చేసుకుంది. మారిటైమ్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. దాని సిగ్నల్స్ మార్చి 8న హర్మూజ్‌లో కనిపించాయి. ఆ తర్వాత అది జాడలేకుండా పోయింది.

నౌకలోని సిబ్బంది ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ , ట్రాన్స్‌పాండర్లను స్విచ్ఛాఫ్ చేశారని తెలుస్తోంది. ప్రస్తుతం అడుగడుగునా ప్రమాదకరంగా మారిన హర్మూజ్‌లో గుర్తింపు తెలియకుండా సిబ్బంది ఈ నిర్ణయం తీసుకున్నారు. జలసంధిని దాటి ఇండియా దిశగా ప్రయాణిస్తున్నప్పుడు.. అంటే ఒకరోజు తర్వాత మళ్లీ ట్రాకింగ్ సిస్టమ్స్‌లో ఈ షిప్ కనిపించింది. సంక్షోభ సమయాల్లో ప్రత్యర్థులకు చిక్కకుండా ఉండేందుకు అసాధారణ పరిస్థితుల్లో షిప్పింగ్ కంపెనీలు ఈ టెక్నిక్‌ను వాడుతుంటాయి. దీనిని గోయింగ్ డార్క్ గా చెప్తుంటారు.

**LOSS OF DOCUMENT**

I, Potharam Srinivas, S/o. Potharam Bhupathi, aged about 61 years, Occupation: Government Employee, R/o. A-11, White Quarters, Opp. ACB Office, Adilabad, Telangana, hereby inform the general public that the original link documents of Sale Deeds bearing Document No. 1878/1989 and Document No. 1240/1989 have been lost on 01-03-2026 while proceeding from Kailashnagar to Ambedkar Chowk, Adilabad. A complaint regarding the loss has been lodged at Adilabad-1 Town Police Station through Meeseva.

## కోల్ మైన్స్ పెన్షన్ పెంపు అత్యవసరం

- మార్చి 30న జంతర్ మంతర్‌లో శాంతియుత నిరసనకు మద్దతు పలకా
- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ పిలుపు




**మంచిర్యాల,12, మార్చి (ప్రజా జ్యోతి) :** భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో బొగ్గు పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తోందని, అయితే దేశ అభివృద్ధికి జీవితమంతా కష్టపడి పనిచేసిన బొగ్గు గని కార్మికులు పదవి విరమణ అనంతరం తక్కువ పెన్షన్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బొగ్గు విశ్రాంత ఉద్యోగుల నాయకుడు ఆళవందార్ వేణు మాధవ్ ఆందోళన వ్యక్తం చేశారు. కోల్ మైన్స్ పెన్షన్‌ను తక్షణమే పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విద్యుత్ ఉత్పత్తి, ఉక్కు పరిశ్రమలు, సిమెంట్ పరిశ్రమలు వంటి అనేక రంగాలు బొగ్గుపైనే ఆధారపడి ఉన్నాయని తెలిపారు. ఈ బొగ్గును భూమి లోతుల్లో నుంచి వెలికితీసే గని కార్మికులు ప్రమాదకర పరిస్థితుల్లో పని చేస్తూ దేశ అభివృద్ధికి తమ శక్తిని ధారపోస్తారని చెప్పారు. అయితే వారు రిటైర్మెంట్ పొందిన తరువాత వారికి అందుతున్న పెన్షన్ మాత్రం అత్యంత తక్కువగా ఉండటం బాధాకరమన్నారు. బొగ్గు గనుల్లో పని చేయడం ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన పనుల్లో ఒకటని అన్నారు. గనుల్లో పనిచేసే సమయంలో కార్మికులు ధూళి, విషవాయువులు, భూగర్భ ప్రమాదాలు వంటి అనేక ప్రమాదాలను ఎదుర్కొంటారని తెలిపారు. కొన్నిసార్లు గని కూలిపోవడం, పేలుళ్లు, అగ్నిప్రమాదాలు వంటి ఘటనలు కూడా జరుగుతాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో పనిచేసిన కార్మికులు రిటైర్మెంట్ అనంతరం ఊపిరితిత్తుల వ్యాధులు, శ్వాస సమస్యలు, గుండె జబ్బులు వంటి అనారోగ్య సమస్యలను ఎక్కువగా ఎదుర్కొంటారని అన్నారు. బొగ్గు గని కార్మికులకు పెన్షన్‌ను కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ద్వారా అందిస్తున్నప్పటికీ, ప్రస్తుతం అమలులో ఉన్న పెన్షన్ పథకం ప్రకారం చాలా మంది రిటైర్డ్ కార్మికులకు నెలకు వెయ్యి రూపాయల వరకు మాత్రమే పెన్షన్ వస్తోందని తెలిపారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం నేపథ్యంలో ఆహారం, వైద్యం, విద్యుత్, ఇల్లు అద్దె వంటి ఖర్చులు విపరీతంగా పెరిగాయని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో తక్కువ పెన్షన్‌తో జీవించడం చాలా కష్టంగా మారిందన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని బొగ్గు గని రిటైర్డ్ కార్మికులకు కనీస పెన్షన్‌ను కనీసం 10 వేల వరకు పెంచాలని, అలాగే పెన్షన్‌కు కరువు భత్యం (డీఏ) కూడా కలపాలని ఆయన డిమాండ్ చేశారు. దీని వల్ల ధరలు పెరిగినప్పుడు పెన్షన్ కూడా పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. దేశ అభివృద్ధికి బొగ్గు గని కార్మికులు చేసిన సేవలను ప్రభుత్వం ఎప్పటికీ మరువకూడదని అన్నారు. జీవితమంతా ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేసి దేశ పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడిన కార్మికులకు గౌరవప్రదమైన జీవితం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఈ నేపథ్యంలో ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ పిలుపు మేరకు మార్చి 30న న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే శాంతియుత నిరసన కార్యక్రమానికి బొగ్గు విశ్రాంత ఉద్యోగులందరూ మద్దతు పలకాలని ఆళవందార్ వేణు మాధవ్ కోరారు. అలాగే బొగ్గు గని విశ్రాంత కార్మికుల సంక్షేమం కోసం మెడికల్ సదుపాయాలు, సామాజిక భద్రత, ఇతర సంక్షేమ పథకాలను కూడా మెరుగుపరచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజా సమస్యలపై పోరాటం చేసిన బీఆర్ఎస్ నేతలకు పోలీస్ నోటీసులు



**జైపూర్, మార్చి 12 ప్రజా జ్యోతి :** ప్రజా సమస్యలపై ఆందోళన చేపట్టిన బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేశారని కోటపల్లి మండల టిఆర్ఎస్ నాయకులు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టిన నేపథ్యంలో ఈ కేసులు నమోదు చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.గురువారం కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు ఎరినాగుల ఓదెలు, మారిశెట్టి విద్యాసాగర్, పెద్దపోలు సాంబగౌడ్, కొట్టె నారాయణ, పిల్లి సమ్మయ్య, ఆసంపెల్లి సంపత్ కుమార్, రాళ్లబండి స్వామి, బోగే మంథయ్య, గుగ్లోత్ బాపు నాయక్ లకు పోలీసులు నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేసినందుకు తమపై అకారణంగా కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టినా చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నాయకత్వంలో ప్రజల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే ముఖ్యపాత్ర

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్వెల్లడి




**ఖానాపూర్ మార్చ్12 (ప్రజా జ్యోతి) :** జిల్లా కేంద్రంలో జరిగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆధ్వ ర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లతో పాటు వివిధ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యుల ప్రజాప్రతినిధులను సన్మానించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలకపాత్ర అని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తనులుగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు గ్రామసభలు నిర్వహిస్తూ, గ్రామంలోని సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులకు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా, వారికి పరిపాలన జ్ఞానం పెరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాకు నిధులు తీసుకురావడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

**పెంబి బ్లాక్‌కు వన్నె తెచ్చిన అధికారులకు ప్రశంసించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ :** ఖానాపూర్ నియోజకవర్గం లోని గిరిజన మండలమైన పెంబి బ్లాక్ వన్నె తీసుకొచ్చి ఇటీవల జిల్లా కలెక్టర్" విశాఖ"లో ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా పెంబి ఆస్పిరేషన్ బ్లాక్‌ను అభివృద్ధి పథంలో నడిపిన ప్రజాప్రతి నిధులను, సన్మానించి అభినందించారు. అధికారులు ప్రజల విలువైన భాగస్వా మ్యంతోనే పెంబి ఆస్పిరేషన్ నుంచి నుంచి ఇన్స్పిరేషన్ వైపు పయనించిందని కొనియాడారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో అద్భుత ప్రగతి కనబరిచి పథకాలు సాధించిన క్రీడాకారులకు జ్ఞాపికలు అందించి, సన్మానించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం శాఖల వారీగా సర్పంచులు ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నిర్మల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు అప్పాల కావ్య, అప్పాల గణేష్ చక్రవర్తి, భైంసా మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ దత్తాత్రి, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మెన్ సయ్యద్ అర్జుమండ్ అలీ, డిఎల్ఎస్ఏ సెక్రటరీ రాధిక, సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షార్ట్ సర్క్యూట్‌తో మూడు ఇల్లు రెండు కొట్టాలు దగ్ధం




**నేరడిగొండ,మార్చి 12 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండలంలోని బోరిగాం గ్రామంలో గురువారం సంభవించిన ఘోర అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి క్షణాల్లోనే వ్యాపించి భీభత్సాన్ని సృష్టించాయి. ఈ ప్రమాదంలో మూడు నివాస గృహాలతో పాటు రెండు పశువుల కొట్టాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. మంటల ధాటికి ఇళ్లలో ఉన్న నిత్యావసర వస్తువులు, నగదు, ధాన్యం మరియు ఇతర విలువైన సామాగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యాయి. అగ్నిప్రమాదం జరిగిన సమ యంలో గ్రామస్థులు మంటలను అదుపు చేసేందుకు శతవిధాలా ప్రయత్నిం చినప్పటికీ అప్పటికే భారీ నష్టం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే ఇచ్చోడ నుంచి ఫైర్ ఇంజన్ సంఘటనా స్థలానికి చేరుకుని గంటల తరబడి శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అధికారులు, గ్రామస్థులు కలిసి కష్టపడి మంటలను అదుపులోకి తీసుకురావడంతో మరింత నష్టం తప్పింది. ఈ ఘటనలో జాధవ్ ప్రేమ్‌సింగ్, జాధవ్ సుందర్, జాధవ్ అంబర్‌సింగ్ నివాస గృహాలు అగ్నికి ఆహుతయ్యాయి. అలాగే జాధవ్ రెడ్డియా, రాథోడ్ బిక్కులాల్‌కు చెందిన పశువుల కొట్టాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో బాధిత కుటుంబాలు కట్టుబట్టలతో రోడ్డున పడటంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

ఈ అగ్నిప్రమాదంలో జరిగిన ఆస్తి నష్టం కనీసం రూ.20 లక్షల వరకు ఉంటుందని రెవెన్యూ అధికారులు ఎంపీడీవో శేఖర్, నాగోరావు ఆర్ఐ ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. తమ సర్వస్వాన్ని కోల్పో యిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి సహాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి బాధితులను ఆదుకోవాలనిగ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గురుకుల కళాశాలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం

విద్యార్థులకు పోషకాహారం, పరిశుభ్రతపై సూచనలు





**మంచిర్యాల, 12 మార్చి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం 7వ రోజు ఆరోగ్య అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యా ర్థులకు పోషకాహారం అవసరం, వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాధుల నివారణ, ఆరోగ్యకరమైన జీవనశైలి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోతే కలిగే సమస్యలు, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థుల చేత నాటిక ప్రదర్శింపజేసి సందేశాన్ని చేరవేశారు. హెల్త్ సూపర్వైజర్ డి.లక్ష్మి మరియు జువాలజీ విభాగా ధిపతి ఈ. శైలజ మాట్లాడుతూ, వేసవికాలం సమీపి స్తున్న నేపథ్యంలో విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తగినంత నీరు తాగడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వివరించారు. ఆంగ్ల భాష విభాగాధిపతి డాక్టర్ పత్తి సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ డి.లక్ష్మి, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, పరిశుభ్రత పట్ల బాధ్యత కల్పించడం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

## బొగ్గు పెన్షనర్ల దుస్థితిపై అంతర్జాతీయ కార్మిక సంస్థ జోక్యం కోరాం

మార్చి 30న జంతర్ మంతర్ వద్ద శాంతియుత ధర్నా
- పి.కె. సింగ్ రాథోర్






**మంచిర్యాల, 12, మార్చి (ప్రజాజ్యోతి) :** భారతదేశంలోని లక్షలాది మంది రిటైర్డ్ బొగ్గు గని కార్మికులు చాలా తక్కువ పెన్షన్‌తో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ తెలిపారు. ఈ సమస్యపై జోక్యం చేసుకోవాలని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజషన్) డైరెక్టర్ జనరల్‌కు ఇ-మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్, ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ తరపున ఈ వినతిని పంపినట్లు పేర్కొన్నారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నిర్వహిస్తున్న కోల్ మైన్స్ పెన్షన్ పథకం కింద ప్రస్తుతం బొగ్గు గని కార్మికులకు లభిస్తున్న పెన్షన్ చాలా తక్కువగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశ పారిశ్రామిక అభివృద్ధికి, ఇంధన భద్రతకు బొగ్గు గని కార్మికులు దశాబ్దాలుగా అత్యంత ప్రమాదకరమైన భూగర్భ పరిస్థితుల్లో పని చేశారని రాథోర్ గుర్తు చేశారు. అయితే పదవీ విరమణ తర్వాత వారికి లభిస్తున్న పెన్షన్ ప్రాథమిక జీవనోపాధికి కూడా సరిపోని స్థాయిలో ఉందని,ఈ సమస్యపై కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, బొగ్గు మంత్రిత్వ శాఖతో పాటు ఇతర సంబంధిత అధికారులకు తమ సంఘాలు పలుమార్లు వినతులు సమర్పించినప్పటికీ సరైన స్పందన రాలేదన్నారు.

పెరుగుతున్న జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని బొగ్గు పెన్షన్ పథకంలో కనీస పెన్షన్‌ను గణనీయంగా పెంచాలని, పెన్షన్‌ను ద్రవ్యోల్బణానికి అనుసంధానించే విధంగా కరవు ఉపశమనం కల్పించాలని కోరుతున్నట్లు తెలిపారు.అదేవిధంగా పెన్షన్‌ను కాలానుగుణంగా సవరించే విధానం తీసుకురావాలని, కోల్ మైన్స్ పెన్షనర్ల కోసం పారదర్శక డిజిటల్ పెన్షనర్ల పోర్టల్ ఏర్పాటు చేయాలని కూడా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని చెప్పారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ నెల 30న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుత ధర్నా నిర్వహించనున్నట్లు రాథోర్ తెలిపారు. దేశానికి సేవలందించిన బొగ్గు గని కార్మికులకు గౌరవప్రదమైన పెన్షన్ కల్పించడం సామాజిక న్యాయం అలాగే మానవ గౌరవానికి సంబంధించిన అంశమని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని అంతర్జాతీయ కార్మిక సంస్థ దయతో పరిశీలించి, భారతదేశంలోని బొగ్గు పెన్షనర్ల సమస్య పరిష్కారానికి తన నైతిక మద్దతు అందిస్తుందని ఆశిస్తున్నామని పి.కె. సింగ్ రాథోర్ తెలిపారు.

## బీసీల సంక్షేమానికి రూ.50 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి

ప్లకార్డులతో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నిరసన



**మంచిర్యాల, 12,మార్చి (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి 50 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన కార్యక్రమంను నిర్వహించారు. ఈనెల 16 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో బీసీలకు తగిన నిధులు కేటాయించాలని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాల్లో బీసీల సంక్షేమానికి లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందన్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ హామీలు అమలులోకి రాలేదని విమర్శించారు. మొదటి బడ్జెట్‌లో 9 వేల కోట్లు, రెండో బడ్జెట్‌లో 11 వేల కోట్లు మాత్రమే కేటాయించడం ద్వారా బీసీలకు ఇచ్చిన హామీలను విస్మరించినట్లేనని అన్నారు. ప్రతి బడ్జెట్‌లో కనీసం 20 వేల కోట్లు కేటాయిస్తే ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్ల లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. కానీ అరకొర నిధులు విడుదల చేస్తూ బీసీల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర జనాభాలో సుమారు 56 శాతం బీసీలు ఉన్నప్పటికీ వారికి తగిన నిధులు కేటాయించకపోతే వారి ఆర్థిక అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో అత్యధిక పనులు నిర్వహించే వర్గం బీసీ సమాజమే అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం అన్యాయం జరుగుతోందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బీసీల సంక్షేమానికి .50 వేల కోట్ల బడ్జెట్ వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, వేముల అశోక్, చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి దినపత్రిక డైరీ ఆవిష్కరణ



**కొమరం భీం జిల్లా ప్రతినిధి మార్చి 12 ప్రజాజ్యోతి :** కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సీనియర్ పాత్రికేయులు బండారి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక 2026 డైరీ ఆవిష్కరణ ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన అనునిత్యం పల్లె సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ సమస్యల పరిష్కారానికి ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక కృషి ఎంతో అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో కొముురం భీం జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బైరగోని సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దారి తవ్వింది ఎవరు వెనకాల ఎవరి హస్తం..?

రసూల్ పల్లి నుండి ఇందారంకు వెళ్ళే దారిపై రాత్రికి రాత్రే తవ్వకాలు రైతులకు ఇబ్బందులు




**జైపూర్ మార్చి12 ప్రజా జ్యోతి :** జైపూర్ మండలంలోని రసూల్ పల్లి గ్రామం నుండి ఇందారం గ్రామం వైపు వెళ్లే రహదారిపై రాత్రికి రాత్రే గుర్తుతెలియని వ్యక్తులు తవ్వకాలు జరపడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వాహనాలు వెళ్లకుండా ఉద్దేశపూర్వకంగా రహదారిని తవ్వడంతో గ్రామస్తులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ ప్రాంతంలో అనుమతి లేని వెంచర్ ముందు కూడా పెద్ద ఎత్తున తవ్వకాలు చేపట్టారు. వెంచర్ లోపలికి వెళ్లే దారిని పూర్తిగా తవ్వివేయడంతో అక్కడికి వాహనాలు వెళ్లే అవకాశం లేకుండా పోయింది. దీనిని బట్టి చూస్తే ఇది యాదృచ్ఛికంగా జరిగిన పని కాదని, ఎవరో ఒకరి ప్రేరణతోనే తవ్వకాలు జరిగి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.రహదారి తవ్వకాల వెనకాల ఎవరు ఉన్నారు.దీనికి ఎవరు ప్రణాళిక వేశారు. ఎందుకు ఈ తవ్వకాలు చేపట్టారు..? అన్న ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

జిల్లాకు పేరు తేవాలి కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి

**ఖానాపూర్ మార్చి 12 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా క్షేత్రస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. జిల్లాలోని నిర్మల్ ఖానాపూర్ మొదలు నియోజక వర్గాల గురువారం జిల్లా కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో నిర్వహించిన అవగాహనా సమావేశంలో నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్‌లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకూ చేరాలని, అభివృద్ధి పనుల్లో ఎక్కడా జాప్యం జరగకూడదని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా దిశానిర్దేశం చేశారు.

అనంతరం, మండలాల వారీగా విచ్చేసిన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లతో కలెక్టర్ విడివిడిగా భేటీ అయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, వారితో కలిసి సామూహికంగా చాయ చిత్రాలు (ఫోటోలు) దిగారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై గ్రామపంచాయతీ ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**ఎల్కతుర్తి మార్చ్12 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై గ్రామపంచాయతీ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉదయం గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య ఉపసర్పంచ్ గొడిశాల రాజు గౌడ్, కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ లక్ష్మణ్ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి బస్టాండ్ కుడలి పరిసర ప్రాంతాల్లోని కిరాణా దుకాణాలు చికెన్ సెంటర్లు మటన్ షాపులు కూరగాయల దుకాణాలు తదితర చిరు వ్యాపార కేంద్రాలను సందర్శించారు. వ్యాపారులకు నిషేధిత ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ సంచులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని సూచించారు. ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించి కస్టమర్లకు ఇస్తే గ్రామపంచాయతీ తరపున కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా మటన్ మరియు చికెన్ షాపుల్లో మాంసాన్ని ప్లాస్టిక్ కవర్లలో కాకుండా తప్పనిసరిగా స్టీల్ లేదా ఇతర ప్రత్యామ్నాయ ప్రాంతాల్లో ఇవ్వాలని గ్రామపంచాయతీ నిర్ణయం తీసుకుంది. గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ప్రతి వ్యాపారి సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 12 (ప్రజాజ్యోతి) :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాన్ని పద్మశాలి కల్యాణ మండపం లో గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, ఘనపూర్ స్టేషన్ మునిసిపల్ ఛైర్పర్సన్ తాటికొండ వినయ్ కుమార్, జనగామ మునిసిపల్ వైస్ ఛైర్పర్సన్ పర్వతాల భూష, ఘనపూర్ స్టేషన్ వైస్ ఛైర్పర్సన్ నీల రాజమ్మ, హాజరయ్యి, వందేమాతరం గీతాన్ని, రాష్ట్ర గేయాన్ని ఆలపించి, ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## సారు పలిమెల మండల అభివృద్ధిపై దృష్టి పెట్టండి

– సర్పంచ్ పలిమేల



**పలిమెల మార్చి 12 (ప్రజా జ్యోతి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల గ్రామ అభివృద్ధి పై సర్పంచులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి ఆధ్వర్యంలో మండల సర్పంచులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ని సారు పలిమెల మండల అభివృద్ధిపై దృష్టి పెట్టండి అని గురువారం రోజున కోరారు. జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల గ్రామాల అభివృద్ధి పై సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో బాగంగా పలిమేల మండలానికి చెందిన సర్పంచులు హాజరై విజయవంతం చేయడంతో పాటు పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి ఆధ్వర్యంలో మండల సర్పంచులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ని సారు మారుమూల పలిమెల మండల అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కోరడం తో పాటు పలు సమస్యలు జిల్లా కలెక్టర్ కి విన్నవించడం తో కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే మండలాన్ని సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలిమేల మండల సర్పంచులు జవ్వాజి పుష్పలత తిరుపతి, వైకుంఠం, రాజబాబు, రాజు, మంజుల, అనూష, స్వరూప మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ వారిచే టీజిఆర్ఎస్ బాలికల పాఠశాలకు కంప్యూటర్ల బహుకరణ




**కొడకండ్ల, మార్చి 12 (ప్రజాజ్యోతి) :** స్థానిక కొడకండ్ల టి.జి.ఆర్ ఎస్ బాలికల గురుకుల పాఠశాలకు ఇన్ఫోసిస్ ప్రతినిధులు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా గురువారం రెండు కంప్యూటర్లను అందించడం జరిగింది. ఇన్ఫోసిస్ ప్రతినిధులు రాపాక స్వాతి నాగరాజు, కేపీ రావు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో డిజిటలికరణ, ఆన్లైన్ క్లాసులకు ఈ కంప్యూటర్లను సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గతంలో గచ్చిబౌలిలోని ఇన్ఫోసిస్ క్యాంపస్ ను విద్యార్థుల సందర్శనకు సహకారం అందించినందుకు వారికి ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

## మొగుళ్ళ పల్లి ఎస్సైగా సురేష్



**ప్రజాజ్యోతి –మొగుళ్ళ పల్లి (ఫిబ్రవరి 12) :** మొగుళ్ళపల్లి నూతన ఎస్సైగా ఎం.సురేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్సైగా పనిచేసిన బొరగాల అశోక్ గణపురం ఎస్హెచ్ఓకు బదిలీ అయ్యారు. ములుగు జిల్లాలో వి.ఆర్.ఎస్సైగా పనిచేసిన ఎం,సురేష్ బదిలీపై మొగుళ్లపల్లి కి వచ్చారు, ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామల సునీత చేతుల మీదుగా

# ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

- ప్రజల గొంతుకగా నిలవాలి ప్రజాజ్యోతి దినపత్రికకు డీసీ రామల సునీత శుభాకాంక్షలు
- ధార్మిక భవన్ కార్యాలయంలో ప్రజా జ్యోతి క్యాలెండర్ విడుదల



**హనుమకొండ మార్చి 12 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లాలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ధార్మిక భవన కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ రామల సునీత చేతుల మీదుగా ప్రజా జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఘనంగా ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజానికి ఉపయోగపడే విధంగా విలువలతో కూడిన వార్తలను ప్రజలకు అందించడం మీడియా యొక్క ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, సమాజ అభివృద్ధికి దోహదపడే విధంగా పత్రికలు పనిచేయాలని ఆమె సూచించారు.ప్రజా జ్యోతి దినపత్రిక ప్రజలకు నిష్పక్షపాతంగా, నిజాయితీతో కూడిన వార్తలను అందిస్తూ ప్రజల నమ్మకాన్ని పొందాలని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించి ప్రజల మధ్య మంచి స్థానం సంపాదించాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాల సమస్యలను ప్రతిబింబిస్తూ ప్రజల గొంతుకగా నిలిచే విధంగా ఈ పత్రిక ముందుకు సాగాలని ఆమె అన్నారు. పత్రికలు ప్రజలకు సమాచారాన్ని అందించడమే కాకుండా, సమాజంలో అవగాహన కల్పించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆమె తెలిపారు. ప్రజా జ్యోతి దినపత్రిక కూడా అదే దిశగా ముందుకు సాగుతూ ప్రజల మద్దతుతో దినదినాభివృద్ధి చెందాలని ఆమె శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, సిబ్బంది, పత్రిక ప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం పాల్గొన్న వారు ప్రజా జ్యోతి దినపత్రిక అభివృద్ధికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు.

## ఆసుపత్రి వెనుక చెత్త కుప్పలు...- కాలనీవాసుల ఆవేదన



**పరకాల, మార్చి 12, (ప్రజా జ్యోతి) :** పరకాల పట్టణంలోని 10వ వార్డులో ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ప్రాంతాలు నీరు చేరి చెత్తాచెదారంతో నిండిపోవడంతో స్థానిక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న వైనాలవాడ ప్రాంతంలో పరిస్థితి మరింత దారుణంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల పక్కన, ఖాళీ ప్రదేశాల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతూ పరిసరాలను కలుషితం చేస్తున్నాయని వారు చెబుతున్నారు. ఈ పరిస్థితుల కారణంగా అక్కడ నివసించే ప్రజలు రోజూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. చెత్త ఎక్కువగా పేరుకుపోవడంతో పందులు, కుక్కలు సంచరిస్తుండటం సాధారణమైందని స్థానికులు తెలిపారు. అంతేకాకుండా పాములు కూడా తిరుగుతుండటంతో కాలనీవాసులు భయాందోళనలకు గురవుతున్నారు. చిన్నపిల్లలు బయటకు వెళ్లడానికే భయపడుతున్నారని వారు పేర్కొన్నారు.

స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని పదేపదే కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతం కావడంతో ప్రత్యేకంగా శుభ్రతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు. చెత్తను తరచుగా తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరుతూ ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి చెత్తను వెంటనే తొలగించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే భవిష్యత్తులో చెత్త పేరుకుపోకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

## లక్ష్యం దిశగా ప్రయాణం

- పదవ తరగతి పరీక్షల్లో విజేతలుగా నిలవండి
- తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు : పోగు అశోక్




**కొడకండ్ల మార్చి 12 (ప్రజాజ్యోతి) :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు అనేవి ప్రతి విద్యార్థి జీవితంలో ఒక కీలకమైన మలుపు అని ఇది కేవలం మార్కుల వేట మాత్రమే కాదని, మీ భవిష్యత్తుకు పునాది వేసే సమయం అని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగు అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ ముందున్నది ఒక యుద్ధం కాదు, మీ ప్రతిభను నిరూపించుకునే ఒక అద్భుతమైన అవకాశం అని ఈ పరీక్షల కోసం మీరు పడే ప్రతి గంట శ్రమ, రేపు మీ విజయానికి బాటలు వేస్తుందని, ఏ పనైనా సరైన ప్లాన్ లేకుండా మొదలుపెడితే గందరగోళం తప్పదని, ప్రతి సబ్జెక్టుకు సమయాన్ని కేటాయించాలని, కష్టమైన సబ్జెక్టులు గణితం, సైన్స్ వంటివి ఉదయం పూట ప్రాధాన్యత ఇవ్వాలని, అప్పుడు మనస్సు తాజాగా ఉంటుందనీ పేర్కొన్నారు.

విజేతలు కాలాన్ని వృధా చేయరని, వారు కాలాన్ని ఒక పెట్టుబడిగా భావిస్తారని, కాలాన్ని అర్థం చేసుకున్న వాడు జీవితాన్ని వ్యర్థం చేసుకోడని, సాగిపోయే కాలం మీకోసం ఆగిపోదని, కరిగిపోయే ప్రతిక్షణం నీకోసం పెరిగిపోదనీ, కాలం వెంట పరిగెత్తుతూ విజయాలను సాధించాలని మహాత్ముడు అన్నాడని తెలిపారు. ఈ ప్రపంచంలో మహోన్నత విజయాలు సాధించిన వారందరూ కూడా సమయాన్ని సరైన రీతిలో వినియోగించుకున్న వారేనని, ఎవరైనా విద్యార్థులు పరీక్షల పట్ల భయం ఉండి ఒత్తిడికి లోనైనట్లయితే వెంటనే తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ నెంబర్లు 9391117100, 9440890073కు ఫోన్ చేసి ఒత్తిడిని సందేహాలను తీర్చుకోవచ్చని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగు అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## జయరాం తండాలో మినరల్ వాటర్ ప్రారంభోత్సవం

సర్పంచి గుగులోతు రమేష్



**రాయపర్తి మార్చ్ 12 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాంతండా లో గురువారం కె వి కె యూనివర్సిటీ మామునూరు వారి ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంటును గురువారం ప్రారంభించడం జరిగింది. దీనికి తండావాసులు స్వాగతం పలికారు. అనేక సంవత్సరాల నుండి తండావాసులు బోరు నీళ్లు తాగడం వలన అనేకమైన ఇబ్బందులు పడుతున్నారు. మినరల్ వాటర్ వలన తండావాసులు ఆరోగ్యంగా ఉండాలని కె వి కె యూనివర్సిటీ ద్వారా ప్రజలకు సహకారం అందించాలని లక్ష్యంగా వారు వాటర్ ప్లాంట్ ను నిర్మించారు. దీనికి తండా నాయకులు సర్పంచు గుగులోతు రమేష్ అదే విధంగా ముఖ్య నాయకులు బానోతు వెంకన్న, గుగులోతు వెంకన్న, జగన్, నరసింహ, అరుణ్ నాయక్, గుగులోతు సింగ్య, భూపాల్ , బాలరాజు,తండావాసులు అందరూ కలిసి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది. దీనికి కెవికె యూనివర్సిటీకి తండావాసులు అభినందనలు తెలిపారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 12 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూర్ – వెంకటేశ్వరపల్లి గ్రామంలో గురువారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులకు 50 వ వివాహ వార్షికోత్సవము సందర్భంగా వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు.

## కాట్రా పెల్లి గ్రామంలోనీటి ఎద్దడి నివారణకు కృషి చేస్తా

కాట్రపల్లి గ్రామ సర్పంచ్ రాపాక పద్మా బ్రహ్మాచారి

**రాయపర్తి మార్చి 12 ప్రజా జ్యోతి :** పండుగ వేళ గ్రామంలో ప్రజలకు నీటి సమస్య ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ గ్రామ ప్రజల అవసరాలను తెలుసుకుంటూ నీటి సమస్య ఉన్నచోట తక్షణమే పరిష్కారం చూపుతున్న గ్రామ సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మాచారి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలోనీ (కత్తి గూడెం, దుబ్బ మీద) ప్రజలు చాలా సంవత్సరాలుగా అవసరాల నిమిత్తం కూడా వారికి నీరు లేక వారు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. అట్టి విషయాన్ని గ్రామ ప్రజలు సర్పంచ్ విన్నవించుకోవడం జరిగింది.

వెంటనే స్పందించినసర్పంచ్ చొరవ తీసుకొని చాలా సంవత్సరాల నుండి పెద్దమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో ఉన్న నిరుపయోగంగా ఉండి అందులో మోటర్ లేక అక్కడి గ్రామ ప్రజలకు నీటి సరఫరా ఆగిపోవడం జరిగింది. అట్టి బోరు లోనికి నూతన మోటర్ మరియు పంపును బిగించి వారికి నీటి సమస్యను తీర్చడం జరిగింది.చాలా సంవత్సరాలుగా ఉన్న నీటి సమస్యను తీర్చడం వల్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారూ.



## చైతన్యం ద్వారానే మోసాలను అరికట్టవచ్చు

కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 12, (ప్రజా జ్యోతి) :** ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా కన్స్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధ్యక్షుడు డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ రచించిన వినియోగదారుల హక్కుల చైతన్య కరపత్రికను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆవిష్కరిస్తూ, రతన్ సింగ్ ఠాగూర్ గత 40 సంవత్సరాలుగా వినియోగ దారుల హక్కుల కోసం ఎన్నో చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈనాటి ఈ కరపత్రంలో,"వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 2009" వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం మోస మోసపూరిత ప్రకటనలు (ఇందులో పాల్గొన్న సెలబ్రిటీలపై జరిమానా మరియు జైలు శిక్ష తదితరాంశాలు) హానికరమైన కల్తీలు, ఆన్లైన్ విక్రయాలు మరియు మోసాలను వినియోదారులు ఈ చట్టం ద్వారా తమకు తాము ఎలా కాపాడుకోవాలో సవివరంగా ఈ కరపత్రంలో రూపొందించడం జరిగిందని. మీరు ఈ 78 సం వయసులో కూడా సమాజ చైతన్యవంతమైన కార్యక్రమాలు చేస్తున్నందుకు అభినందిస్తున్నానని ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టంపై ఆహ్వాన కలిగి మిమ్మలను మీరు రక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వరంగల్ జిల్లా ఎన్ఎస్ఎస్ అధికారి మరియు స్టేట్ కన్స్యూమర్ క్లబ్స్ కోఆర్డినేటర్ కొడిమాల శ్రీనివాసరావు, విజిలెన్స్ కమిటీ మెంబర్ బండ కాళిదాస్, కన్స్యూమర్ ఆక్టివిటీస్ డాక్టర్ జగదీష్ ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ప్రదర్శనను వీక్షించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 12,(ప్రజాజ్యోతి) :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమం సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టరేట్లో గురువారం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తిలకించారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, ముఖ్యంగా పారిశుద్ధ్యం మరియు ఇతర థీమ్లపై జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా ఈ ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. వివిధ శాఖల ద్వారా అమలు చేసిన పనులు, ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని చిత్రాల రూపంలో ప్రదర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రదర్శనలోని చిత్రాలను ఆసక్తిగా పరిశీలించి, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా అవగాహన కల్పించడంలో ఇటువంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ రవి, డిఆర్డీఓ మేన శ్రీను సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 17న స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాల ఎంపికలు



**పరకాల, మార్చి 12 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లాలోని స్పోర్ట్స్ పాఠశాలలో 2026--27 విద్యాసంవత్సరానికి నాలుగవ తరగతి ప్రవేశాల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న పరకాల మండల విద్యార్థులకు ఈ నెల 17న మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఎస్. రమాదేవి తెలిపారు. ఈ ఎంపికలు పరకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించబడతాయని ఆమె పేర్కొన్నారు.ఈ ప్రవేశాలకు 01-09-2017 నుంచి 31-08-2018 మధ్య జన్మించి ప్రస్తుతం మూడవ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థుల తల్లిదండ్రులు ఈ నెల 12వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు మార్చి 28 నుంచి ఏప్రిల్ 1 వరకు జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించి అర్హత సాధించిన వారికి స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాలు కల్పిస్తామని మండల విద్యాశాఖ అధికారి ఎస్.రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.



# కల్మల్ చెరువు పీహెచ్‌సీలో మెగా హెల్త్ క్యాంపు

గరిడేపల్లి,మార్చి 12(ప్రజా జ్యోతి): 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా కల్మల్ చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కల్మలచెరువు గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ




ప్రజలకు 200 మందికి పైగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను వైద్యులు అందజేశారు. ముఖ్యంగా రక్తపోటు,మధుమేహం వంటి వ్యాధులపై పరీక్షలు చేసి ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జి.శ్రీనివాస్,వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లు,పంచాయితీ కార్యదర్శి నారగాని మౌనిక,ఏఎన్ఎమ్ లు,ఆశ వర్కర్లు, పిహెచ్ సి ఆఫీస్ స్టాఫ్,వైద్య సిబ్బంది,గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో పాఠశాలలను తనిఖీ చేసిన ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం

మోత్కూరు మార్చి 12 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, మౌలిక సదుపాయాలను అంచనా వేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం గురువారం మోత్కూరు మండలంలోని మున్సిపాలిటీ పరిధిలో గాంధీనగర్,




పద్మశాలి కాలనీ, కాశవారి గూడెం, ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసింది. ఈ సందర్భంగా నోడల్ బృంద సభ్యులు వనం వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలల పనితీరును సమీక్షించే ఉద్దేశంతో ప్యానల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, క్రీడా కార్యక్రమాలు, లైబ్రరీ నిర్వహణ, ఉపాధ్యాయుల డైరీలు, లెసన్ ప్లాన్స్, ఎఫ్ఎల్ఎన్, ఎఫ్ఎల్ఎస్, ఉపాధ్యాయుల హాజరు, స్టాక్ రిజిస్టర్లు, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి అంశాలను బృందం సమగ్రంగా పరిశీలించింది. అలాగే పాఠశాలలలో అలైన్మెంట్ పాటించడంతో పాటు ఉపాధ్యాయ సమీక్ష సమావేశాలను నిర్వహించాలని సూచించింది. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు వనం వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి, పాఠశాల హెడ్మాస్టర్లు పుష్పలత, పరమేశ్వరి, నర్సయ్య, సుధాకర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు

ఆలేరు మార్చి 12 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని సెయింట్ పీటర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు గురువారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనగ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గా రంగు



ప్రతికు, డీఈవోగా అరుణ్ కుమార్, ఎంఈఓ గా సందీప్, ప్రధానోపాధ్యాయులుగా విష్ణువర్ధన్ రెడ్డి వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, కరస్పాండెంట్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరలక్ష్మి , రమణ ,నాగరాణి, అశ్విని, రాజేశ్వరి ,కన్నయ్య, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# నేడు సుధా బ్యాంకుకు 5స్టార్ క్వాలిటీ రేటింగ్ పురస్కారం అందజేత

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 12(ప్రజాజ్యోతి): సుధా బ్యాంక్ అత్యుత్తమ నిర్వహణ,పనితీరు ఆధారంగా అంతర్జాతీయ హై క్వాలిటీ హైమ్ రేటింగ్ సంస్థ సుధా బ్యాంక్ కు 5 స్టార్ రేటింగ్ పురస్కారం ప్రకటించింది.ఈ పురస్కారంను నేడు త్రివేణి గార్డెన్స్ లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సుధా బ్యాంక్ కు అందజేయనున్నట్లు సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్,ఈ గురుకులం ఫౌండర్ ఫర్ ఐఏఎస్ ట్రైనర్ ఆకెళ్ళ రాఘవేంద్ర రానున్నట్లు తెలిపారు.బ్యాంక్ 52వ సర్వసభ్య సమావేశం నిర్వహించి వాటాదారుల సమక్షంలో ఈ పురస్కారాన్ని అందుకోవటం ఎంతో గర్వకారణమని అన్నారు.

# పేదల సంక్షేమం కోసం పనిచేస్తుంది కాంగ్రెస్ పార్టీ

**బిజెపి, బిఆర్ఎస్ పార్టీల చిల్లర మాటలు నమ్మొద్దు**

**సూది మానంత భూమి ఎవరు గుంజుకోరు**

**దుర్మార్గుల అసత్య ప్రచారాలు నమ్మొద్దు**

**ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

ఆలేరు మార్చి 12 ప్రజా జ్యోతి: పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఇందిరాగాంధీ భవనంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ యాక్టివ్ 1908 ప్రకారం యాక్టివ్ 22 నిషేధిత జాబితాలో చేర్చబడినటువంటి ప్రభుత్వ భూములు ఎండోమెంట్ భూములు సీలింగ్ భూములు దేవస్థానానికి సంబంధించిన భూములు రిజిస్ట్రేషన్ చేయొద్దని నిషేదించారన్నారు. ఎవరైనా దుర్మార్గులు ప్రభుత్వ భూములు గానీ సీలింగ్ భూములు గానీ దౌర్జనంగా ఆక్రమించి బై నెంబర్లు వేసి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని చెప్పి యాక్టివ్ 22 ప్రకారం నిషేధిత జాబితాలో పెట్టడం జరిగిందన్నారు. గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు ప్రభుత్వ భూమి కావచ్చు ఏ ఒక్క గుంట గాని ప్రభుత్వం తీసుకునే ఉద్దేశం లేదని తేల్చి చెప్పారు. అక్రమ భూములు రిజిస్ట్రేషన్ ఆపాలని చెప్పి మీకు ఇచ్చినటువంటి ప్లాట్లు గాని ఇండ్లు గాని ఒక గుంట కాదు గజం కూడా జాగపోదని మాట ఇస్తున్నామన్నారు. తొందర్లోనే ఆలేరులో ఇల్లు లేనటువంటి నిరుపేదలకు 250 ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. రాజకీయగంగా ఎదుర్కోలేక బిఆర్ఎస్ , బిజెపి నాయకులు పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి




మీ ఇల్లు గుంజుకుంటారు అని అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఇలాంటివి నమ్మొద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వం పేదలకు కుడు ,గుడు, గుడా కల్పిస్తున్న ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ముందుండి ఎదురుకోలేక మాకు భవిష్యత్తులో స్థానం లేదని బిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులు చీకటి ఒప్పందం కుదుర్చుకొని కాంగ్రెస్ పార్టీ మీద బురద చల్లుతున్నారన్నారు. ఎవరైనా తప్పుడు ప్రచారాలు చేస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీపీ శ్రీశైలం, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఎండి సలీం, ప్రకాష్ రెడ్డి, మధు, అజయ్ ,రాజశేఖర్ ,విక్రమ్, సిద్దులు ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాటక రంగంలో ఢిల్లీ వరకు చేరిన మిర్యాలగూడ ఖ్యాతి

## మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం శ్రమ వెలకట్టలేనిది

## ప్రముఖ పారిశ్రామికవేత్తలు కర్నాటి రమేష్, బండారు కుశలయ్య

మిర్యాలగూడ, మార్చి 12,( ప్రజాజ్యోతి ): తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ మరియు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మిర్యాలగూడ, సాంస్కృతిక కళా కేంద్రం మిర్యాలగూడ ల సంయుక్త ఆధ్వర్యంలో మినీ రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నందినీ అవార్డ్స్ –




2026 జాతీయస్థాయి పద్య నాటక,సాంఘిక నాటక పోటీలు మరియు నృత్యోత్సవాలు నాల్గవ రోజు గురువారం ప్రముఖ పారిశ్రామికవేత్తలు కర్నాటి రమేష్,బండారు కుశలయ్య, గొల్ల రామశేఖర్ లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటక రంగంలో దినదినాభివృద్ధి చెందుతూ దేశ రాజధాని ఢిల్లీ వరకుమిర్యాలగూడ ఖ్యాతి చేరిందాన్నారు. దీనికి విశేష కృషి చేస్తున్న మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ళ రామచంద్రరావు,సెక్రటరీ పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ ల శ్రమ వెలకట్టలేనిదన్నారు. మిర్యాలగూడకు ఇంతటి ఖ్యాతిని అందించిన కళాకారులకు ఏమిచ్చినా తక్కువే అవుతుం దన్నారు. రేపటి తరానికి ఈ నాటికలుకనుమరుగు కాకుండా ఉచిత నటనకు సంబంధించి నశిక్షణ తరగతులు ప్రారంభించా లని, అందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు.అనంతరం ముందుగా పాటల పోటీలను నిర్వహించి అనంతరం నాటికల ప్రదర్శన నిర్వహించారు. హర్ష క్రియేషన్స్ విజయవాడ వారిచే చెరిగిపోని చిరునామా సాంఘిక నాటిక, నటరాజ డ్రమటిక అసోసియేషన్ పెందుర్తి విశాఖపట్నం వారిచే నీళ్లు నీళ్లు అనే సాంఘిక నాటిక, మయూరి ఆర్ట్స్ క్రియేషన్స్ వరంగల్ వారిచే వివాహ బంధం అనే సాంఘిక నాటికల ప్రదర్శన జరిగింది. అనంతరంనటీనటులకు, నిర్వాహకులకు పారితోషకంతో







పాటు షీల్డు,ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు,అధ్యక్షులు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి వెంకటలక్ష్మీనారాయణ శర్మ,సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య,సత్యనారాయణ, శ్రీనివాస రావు, రాఘవయ్య,శైలజ, సరస్వతి,నాగమణి, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపురం గ్రామంలో రెండు చెరువుల నింపాలి

## గ్రామ సర్పంచ్ పరిదే మమత సంతోష్

ఆలేరు మార్చి 12 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని రాఘవపురం గ్రామంలో ఉన్నటువంటి మీది చెరువు కామను చెరువులు



గోదావరి జలాలతో బొమ్మకు రూరిజర్వేయర్ ద్వారా నింపాలని గ్రామ సర్పంచ్ పరిదే మమతా సంతోష్ గురువారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కీ వినతి పత్రం అందించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని ఎస్సీ మరియు బీసీ కమ్యూనిటీ భవనానికి బ్యాలెన్సింగ్ నిదురు మంజూరు చేయాలని కోరారు. లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గ్రామం నుండి పెద్దరామచర్ల మరియు దక్షిణ కాశీ నుండి కాశీనగర్ వరకు రోడ్డు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధల నరేష్, వార్డు సభ్యులు దేవేంద్ర, సత్యనారాయణ, సుస్మిత, జవాజి, ప్రదీప్ ,మాజీ వార్డు మెంబర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుంది

**నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులపై అనేక బాధ్యతలు ఉన్నాయి**

**ప్రజలతో మమేకమై పనులు చేసినప్పుడే ప్రజల మన్ననలను పొందుతారూ**

**రాష్ట రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ మార్చి 12(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా గురువారం నల్గొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, మున్సిపల్ కాన్సిలర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులపై అనేక బాధ్యతలు ఉన్నాయని, ప్రజలతో మమేకమై పనులు చేసినప్పుడే ప్రజల మన్ననలను పొందుతారని అన్నారు. మున్సిపల్ పట్టణాలలో ప్రజలు అనేక సమస్యలతో ఉంటారని, వారి సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, తన వంతు సహకారం మున్సిపాలిటీల అభివృద్ధికి ఎల్లప్పుడు ఉంటుందని మంత్రి వెల్లడించారు. ముఖ్యంగా విద్యతోనే మార్పు వస్తుందని ప్రతి ఒక్కరు చదువుకునేలా చూడాలని, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పారిశుధ్యం పై దృష్టి సారించాలని,



అలాగే బడ్జెట్ సమావేశాలు నిర్వహించి మున్సిపాలిటీలను సవ్యంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక రూపొందించాలని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యక్రమాలపై దృష్టి సారించాలని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులందరూ కలిసి పనిచేసి అభివృద్ధి, సంక్షేమాన్ని సాధించాలని కలిసికట్టుగా పనిచేస్తే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. పన్నుల వసూలు పై కూడా దృష్టి పెట్టాలన్నారు. అభివృద్ధితో పాటు, రోడ్డు భద్రత, యువత మత్తుపదార్థాల బారిన పడకుండా ఉండడం, తదితర సామాజిక అంశాలపై కూడా దృష్టి సాధించాలని తెలిపారు. 10400 కోట్ల రూపాయలతో చేపట్టనున్న హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులకు టెండర్లు పిలవడం జరిగిందని ,320 కోట్ల రూపాయలతో నల్గొండ నుండి ధర్వేశిపురం వరకు రహదారి విస్తరణకు టెండర్లు పిలిచామని, మాల్– హైదరాబాద్ లైన్ విస్తరణ పనులు కూడా చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక అమలులో భాగంగా క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు దృష్టి సారించాలన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకువెళ్ళేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు ప్రజల సమస్యలు తెలుస్తాయని, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మమేకమై ప్రజలకు సౌకర్యాలు, సేవలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, తాను కూడా జిల్లాలో పర్యటించినప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అదేవిధంగా ప్రజావాణిశంలో సమస్యల కోసం ప్రజలు సమర్పించే సమస్యలపై కూడా దృష్టి సారిస్తాన్నారు. ఉగాదికి సామూహిక ఇందిరమ్మ గృహ ప్రవేశాల కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలని, వెంటనే మున్సిపల్ బడ్జెట్ సమావేశాలను ఏర్పాటు చేసి బడ్జెట్ అంచనాలపై చర్చించాలని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను షెడ్యూల్ ప్రకారం ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేటర్లకు, కౌన్సిలర్లకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం సంతోషమని, నూతన ప్రజాప్రతినిధులు ప్రజల్లో ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన తీసుకుని వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజల కోసం పనిచేయాలని, ప్రజాక్షేత్రంలో ఉండాలని పిలుపునిచ్చారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పథకాలను తెలుసుకొని అవగాహన పొందినప్పుడే క్షేత్రస్థాయిలో ప్రజలకు మంచి చేయగలుగుతారని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం



చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేసే పలు ప్రభుత్వ పథకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, వీడియోల ద్వారా మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు అవగాహన కల్పించారు. పలువురు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన తమకు ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికతో పాటు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం సంతోషంగా ఉందని, ఇది తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపుకలెక్టర్,, నల్గొండ ఆర్ డి వై. అశోక్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్,చందూరు ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## పాస్టిక్ నిర్మూలన పై అవగాహన

కమ్మర్ పల్లి మార్చ్ 11,ప్రజా జ్యోతి:
ప్రభుత్వం చేపట్టినటువంటి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక




లో భాగంగా కోన కోన సముందర్ గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలనపై గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ కిరాణా షాప్, చికెన్ సెంటర్ టిఫిన్ సెంటర్ల వద్ద యజమానులకు ప్లాస్టిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వాడడంపై వచ్చే రోగాల గురించి వివరించారు. ప్లాస్టిక్ ని పూర్తిగా నివారించాలని కోరారు. ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మి,శారద, పుష్ప, ఏఎన్ఎం అమృత, వార్డు సభ్యులు శేఖర్. కారోబార్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్ష లకు అన్నిఏర్పాట్లుపూర్తి

### మండలవిద్యాశాఖాధికారి నేర ఆంధ్రయ్య

కమ్మర్ పల్లి మార్చ్ 11,ప్రజా జ్యోతి:
ఈనెల14 వ తారీఖు నుండి జరగనున్న పదోతరగతి పరీక్షల కోసం ఏర్పాట్లు పూర్తి చేసామని ఎంఈవో నేరఆంధ్రయ్య గురువారం. తెలిపారు మండలంలోని ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒకటి కేజీబీవీ,నాలుగు ప్రైవేట్ పాఠశాలల నుండి మరియు భీంగల్ మండలం మెండోరా పాఠశాల విద్యార్థులు మొత్తంగా 478 మంది విద్యార్థులు హాజరవు తున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి 400 ప్రైవేట్ పాఠశాలలు నుండి 78 మొత్తం 478 మంది వివిధ పాఠశాలల విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారు అని తెలిపారు. పరీక్షల నిర్వహణకు చీఫ్సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్, అధికారులను మరియు ఇన్విజి లేటర్లను నియమించ డంజరిగిందన్నారు కమ్మర్పల్లి మండలంలోని నాలుగు పరీక్షా కేంద్రాలలో వీరు పరీక్షలు రాయనున్నారు జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల కమ్మర్పల్లి, చౌట్పల్లి, కొనసాముందర్ మరియు హాసకొత్తూరు ,పరీక్ష కేంద్రంలో హాజరవుతున్నారనీ , మండల పరిధిలోని విద్యార్థులకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది అని, పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ,పరీక్షల సందర్భంగా విద్యార్థులకు త్రాగునీరు, ప్రథమ చికిత్స మొదలగునవి అందుబాటులో ఉంచడం జరుగుతుంది అన్నారు. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయి. విద్యార్థులు అందరు తమ తమ పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటలకు చేరుకోగలరని తెలిపారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఉచిత దంత ఆరోగ్య శిబిరం

నిజామాబాద్ రూరల్: మార్చి, 12 (ప్రజా జ్యోతి)
తెలంగాణ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో, తిరుమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ సహకారంతో గురువారం విశ్వవిద్యాలయంలో ఉచిత ఓరల్ డెంటల్ హెల్త్ స్క్రీనింగ్ & ఎడ్యుకేషన్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ 100 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా నిర్వహించిన ఈ శిబిరం ద్వారా నోటి ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడం, ముందస్తుగా గుర్తించి చికిత్స పొందేలా ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపకుల పతి ఆచార్య టి. యాదగిరిరావు మాట్లాడుతూ దంత పరీక్షలు, నోటి పరిశుభ్రత మరియు ఆరోగ్యకరమైన నోటి అలవాట్లు ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సమయానికి దంత



పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక నోటి వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. ఈ శిబిరంలో విద్యార్థులు, అధ్యాపకులు మరియు విశ్వవిద్యాలయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని దంత పరీక్షలు చేయించుకున్నారు. వైద్య నిపుణులు నోటి పరిశుభ్రతపై సూచనలు అందించి సరైన దంత సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. నోటి ఆరోగ్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ నిర్వహించిన ఈ శిబిరం విజయవంతం కావడంలో తెలంగాణ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు తిరుమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ మధ్య ఉన్న సమన్వయం కీలక పాత్ర పోషించింది.

## అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి 27వ వార్షికోత్సవం

ధర్పల్లి :మార్చి/ 12 ( ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ పెద్దిరాజు సహిత పెద్దమ్మ దేవస్థాన 27వ వార్షికోత్సవ ఉత్సవాలు జరుపుతున్న



ముదిరాజ్ పందేన వాడ నంబర్ వన్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ నెల 11 తేదీ నుండి అమ్మవారి పందిరి, అభిషేకం, అలంకరణ , దర్శనం, తీర్థ ప్రసాదం, పల్లకి సేవ శ్రీ మూల నక్షత్ర యుక్త సింహలగ్న పుష్కరంశ సుమూర్తమున శ్రీ పెద్దిరాజు సహిత పెద్దమ్మా తల్లి దివ్య వైభవోపేత కళ్యాణ మహోత్సవం అమ్మ వారి అభిషేఖం, దివ్య జ్యోతి అఖండా దీపారాధన పూజా గౌరీ పూజా నవగ్రహా అళంకారణ అన్నప్రసాదం కనులవిందుగా జరుగనున్నాయి. అధిక సంఖ్యలో భక్తజనం పాల్గొనీ దేవి అనుగ్రహం కొరకు తరలి వచ్చారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలి

### దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు: ఎమ్మెల్యే భూపతి రెడ్డి

నిజామాబాద్ రూరల్: మార్చి, 12 (ప్రజా జ్యోతి)
పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి గత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన సమూల మార్పులే ప్రధాన కారణమని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం డిచ్పల్లి శివారులోని అమృత్ గార్డెన్లో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమం రాష్ట్ర గేయంతో ప్రారంభమై జ్యోతి ప్రజ్వలనతో కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.



గ్రామస్థాయిలో సర్పంచులు సమర్థవంతంగా పనిచేసినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు సహా ఇతర అభివృద్ధి పథకాలను గ్రామస్థాయిలో సమర్థంగా అమలు చేయాల్సిన బాధ్యత సర్పంచులదేనని అన్నారు. గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, మహిళా భవనాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ సర్పంచుల ముఖ్య బాధ్యతలని గుర్తు చేశారు. గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా పనిచేయాలని, గ్రామస్థాయిలో పరిష్కరించగల సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల ఎన్నికైన సర్పంచుల్లో అధిక శాతం మహిళలు, యువ నాయకులే ఉండటం సంతోషకరమని తెలిపారు. ప్రజల కోసం కష్టపడి పనిచేస్తే మంచి రాజకీయ భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ రాష్ట్ర చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మునిపెల్లి సాయిరెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, డీఆర్డీఓ పీడీ సాయి గౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, డీఎల్పీఓలు, ఆయా మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ రాజ్ అధికారులు మరియు నూతనంగా ఎన్నికైన సర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీర్కూరు గ్రామపంచాయతీ 1వ వార్డు అభివృద్ధి దిశగా కృషి: వార్డు మెంబర్ అహ్మద్

బాన్సువాడ ఆర్ సి(ప్రజా జ్యోతి):
బీర్కూర్ మండల కేంద్రంలోని గ్రామపం



చాయతీ 1వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. వార్డు మెంబర్ అహ్మద్ ఆధ్వర్యంలో పరిశుభ్రత, పారిశుధ్యం, డ్రైనేజ్ వ్యవస్థ, విద్యుత్ మరియు తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్ అహ్మద్ స్వయంగా సఫాయి కార్మికులతో కలిసి వార్డులో శుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజా పాలనలో భాగంగా కాలనీవాసులు చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త బండిలోనే వేయాలని సూచించారు. వార్డు ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే, సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ సహకారంతో వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం ప్రజల సహకారం కూడా అవసరమని ఈ సందర్భంగా కోరారు.

## ఇంటి తలుపు పగలగొట్టి ఆస్తి ధ్వంసం

నిజామాబాద్ రూరల్; మార్చి, 12 (ప్రజా జ్యోతి):
పాత కక్షల నేపథ్యంలో కొంతమంది వ్యక్తులు ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి ఆస్తిని ధ్వంసం చేసిన సంఘటన జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... మార్చి 11వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో సిరికొండ మండలంలోని



ముషీర్ నగర్ గ్రామానికి చెందిన బట్టు సక్రు ఇంటి వద్ద ఈ ఘటన జరిగింది. అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు పాత కక్షలను మనసులో పెట్టుకుని పథకం ప్రకారం బట్టు సక్రు ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఇంటి ప్రధాన తలుపును పగలగొట్టి, ఇంట్లో ఉన్న వివిధ వస్తువులను ధ్వంసం చేశారు. అదేవిధంగా ఇంటి బయట ఉన్న బాత్రూం గోడను కూడా కూల్చివేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు సిరికొండ ఎస్సై జె రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## పేదింటి ఆడబిడ్డకు పుస్తే మట్టెల వితరణ

బీబీపేట్, ప్రజా జ్యోతి మార్చి 12:
బీబీపేట మండలం లోని మల్కాపూర్ గ్రామంలో మానవత్వం చాటుకున్న సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన శ్యాంనోళ్ల రేణుక (భర్త: లేట్ రమేష్) కుమార్తె వివాహ మహోత్సవం సందర్భంగా, సిరిగడ స్వామి (తండ్రి: శంకరయ్య) తన వంతు సహాయంగా వివాహానికి అవసరమైన పుస్తే మట్టెలను కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ, పేద కుటుంబాలకు అండగా నిలబడటం అభినందనీయమని కొనియాడారు. రేణుక కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని తెలుసుకొని, స్వామి చేసిన ఈ దాతృత్వాన్ని గ్రామస్థులందరూ



ప్రత్యేకంగా అభినందించారు. తమ కుమార్తె పెళ్ళికి ఈ విధంగా సహాయం చేసినందుకు రేణుక కుటుంబ సభ్యులు స్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ రామగళ్ళ నాగరాజు, ఉప సర్పంచ్ లక్ష్మీ రవి, మరియు వార్డు సభ్యులు, పెళ్లికూతురు కుటుంబ సభ్యులు, పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోవింద్ పేట్ లో హెల్త్ క్యాంప్ నిర్వహన

### ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ఆర్మూర్,మార్చ్ 12 ప్రజాజ్యోతి:
ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ గ్రామం లో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక లో భాగంగా గోవింద్ పేట్ గ్రామం లోని గ్రామా సర్పంచ్ అప్పాలా గణేష్, ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ



క్యాంప్ లో జిహెచ్ఎంసీ డాక్టర్ లు పాల్గొన్నారు.ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం లో భాగంగా ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వా రికున్న టువంటి అనారోగ్య సమస్యలు చెప్పుకున్నారు. ఆరోగ్య కేంద్రం లోనే వారికీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇచ్చారు. దాదాపు 100 కు పైగా రోగులు ఈ హెల్త్ క్యాంప్ లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆరోగ్య కేంద్రం నిర్వాహహన గూర్చి డాక్టర్లను ఆడికి తెలుసుకున్నారు. రికార్డ్స్ లను తనిఖీ చేసారు. ఆరోగ్య పరంగా పలు సూచనలు ఇచ్చారు. ఆమె వెంట డి ఎం ఎహెచ్ ఓ రాజశ్రీ, డిప్యుటీ డిఎంఎహెచ్ ఓ రవీందర్, ఏరియా డాక్టర్ మెడికల్ ఆఫీసర్ మానస,డాక్టర్ గీత గైనకాలజిస్ట్ డాక్టర్ నవీన్ పీడియాట్రిక్డాక్టర్ మహతి అప్తాల్మజీడాక్టర్ శంభు ఆర్థోపెడిక్స్ డాక్టర్ సతీష్ డెంటల్ డాక్టర్ చంద్రమోహన్ జనరల్ డాక్టర్ అమూల్య తేజ నర్సింగ్ ఆఫీసర్ ప్రథమిక ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు అందజేత...

నాగిరెడ్డిపేట్,మార్చి12(ప్రజాజ్యోతి):
విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పదో




తరగతిలో ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత సాధించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సాయిబాబా అన్నారు.సోమవారం నాగిరెడ్డిపేట్ మండంలోని బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న46 మంది విద్యార్థిని,విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు ఇతర సామాగ్రి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండే ప్రణాళిక బద్ధమైన చదువులు అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థానానికి చేరుకోని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో వేలాది మోడల్ స్కూల్ ఏర్పాటు చేసి ప్రతి నిరుపేదలకు నాణ్యమైన విద్యను కార్పొరేట్ స్థాయిలో అందించారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ ,బిఆర్ఎస్ నాయకులు పడమటి దుర్గయ్య,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త చాట్ల శ్రీశైలం చిత్రపటానికి నివాళులర్పించిన షబ్బీర్ అలీ

కామారెడ్డి ప్రతినిధి
మార్చి 12. (ప్రజాజ్యోతి):
కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకుడు చాట్ల శ్రీశైలం ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో గురువారం నిర్వహించిన వారి పెద్దకర్మ





కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై నివాళులర్పించారు. కామారెడ్డి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న షబ్బీర్ అలీ, చాట్ల శ్రీశైలం చిత్రపటానికి పూలమాల వేసి వారి స్మృతిని స్మరించుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, చాట్ల శ్రీశైలం కామారెడ్డి పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్తగా మాత్రమే కాకుండా, అనేక మందికి ఉపాధి కల్పించిన దాతృత్వ స్వభావం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. తమ వ్యాపార సంస్థల ద్వారా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వేలాది కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, సమాజానికి సేవలందించిన వ్యక్తి అని ఆయన కొనియాడారు. అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా శ్రీశైలం ఎల్లప్పుడూ ముందుండేవారని, అవసరమైన వారికి సహాయం చేయడంలో ఎప్పుడూ వెనుకాడని మంచి మనసున్న వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారని షబ్బీర్ అలీ తెలిపారు. శ్రీశైలం మృతి వారి కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా, కామారెడ్డి జిల్లాలో ఆయన సంస్థలతో అనుబంధం ఉన్న వేలాది కుటుంబాలకు తీరని లోటని షబ్బీర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, సామాజికవేత్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని చాట్ల శ్రీశైలం కి నివాళులర్పించారు.

## ఎంపీ నిధుల నుండి 10 లక్షలు మంజూరు

బాన్సువాడ ఆర్ సి మార్చ్ 12 ప్రజా జ్యోతి:
బోర్లంగ్రామ ఆదిబసవేశ్వర్ ఆలయ ప్రయాణంలో నూతనంగా బాతు రూమ్ (మరుగుదొడ్లు) కొరకు యం పి నిధుల ద్వార మంజూరైన 10. లక్షలు (పది లక్షలు) పనికి ముగ్గు వేసి పలు పనుల ముహూర్తం చేశారు ఈ కార్యక్రమంలో బోర్లం మాజీ సర్పంచ్ కె శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ సునుగురు పెద్ద బస్వయ్య,బాన్స్వాడ ఏఎంసీ మాజీ చైర్మన్ నర్సింలు, బోర్లం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్, ఎ ఈ రాఖేష్, ప్రసన్న కుమార్ వార్డు సభ్యులు గాండ్ల సాయిలు,మంగలి భాస్కర్ మద్ది సిద్దు,గూల ఎర్ర సాయిలు నాయకులు మన్నే చిన్న సాయిలు టేకుల మొగులయ్య మన్నేనాగ భూషణం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సాగునీటి సమస్యపై స్పందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

సిద్దిపేట రూరల్, మార్చి 12, (ప్రజాజ్యోతి): సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామ రైతులు తమ పంట పొలాలకు సాగునీరు అందేలా వెంకయ్యచెరువును నింపాలని కోరుతూ వంగ రాజేశ్వర్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశారు. రంగనాయకసాగర్ ఎడమ కాలువ తమ పొలాల గుండా సుమారు 10 కిలోమీటర్లు



ప్రవహిస్తున్నప్పటికీ ప్రయోజనం లేకపోవడం, మల్లన్నసాగర్ R3 కాలువ పనులు మధ్యలోనే ఆగిపోవడం వల్ల సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తెలిపారు. రైతుల సమస్యలను విన్న వంగ రాజేశ్వర్ రెడ్డి వెంటనే ఇరిగేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సమస్యల పరిష్కారంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని ఆయన అన్నారు. అవసరమైతే రైతులకు వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం కూడా అందిస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒగ్గు రాజేష్, ఆలయ కమిటీ చైర్మన్ పుల్లూరి కనకయ్య, దేశెట్టి తిరుపతి, వార్డు సభ్యులు యోగి, వైనాష్ యాదవ్, కుంచం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## మార్చి 28న సిద్దిపేటలో జాతీయ లోక్ అదాలత్

సిద్దిపేట, మార్చి 12 , (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 28న సిద్దిపేట కోర్టు భవనంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్పర్సన్ కే. సాయి రమ దేవి తెలిపారు.ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో క్రిమినల్, సివిల్, ఎక్సైజ్, చెక్ బౌన్స్ , మోటార్ వాహన ప్రమాదాలకు సంబంధించిన మాక్ట్ కేసులు పెద్ద సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మార్చి 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ కేసులు, ని ఆక్ట్ కేసులు , మోటార్ వాహనాల కేసులను పరస్పర రాజీ ద్వారా త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు.క్షణికావేశంలో జరిగిన తప్పుల వల్ల సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్న కేసులను లోక్ అదాలత్ ద్వారా ఒకేసారి పరిష్కరించుకోవడం ద్వారా సమయం, ధనం రెండూ ఆదా అవుతాయని తెలిపారు.న్యాయవాదులు, పోలీసులు సంబంధిత పార్టీలకు లోక్ అదాలత్ ప్రాముఖ్యతను వివరించి, ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ ద్వారా పరిష్కారమయ్యేలా సహకరించాలని ఆమె కోరారు.

## పదవ తరగతి పరీక్షలకు తగిన బందోబస్తు
### –పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్



సిద్దిపేట రూరల్ , మార్చి 12 , (ప్రజాజ్యోతి ): పదవ విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాసేలా అన్ని పోలీస్ స్టేషన్ల ద్వారా తగిన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ తెలిపారు. సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కమిషనర్ ఎ 163 బి ఎన్ ఎస్ ఎస్ –2023 సెక్షన్ కింద ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లాలోని 82 పరీక్షా కేంద్రాల చుట్టూ 500 మీటర్ల పరిధిలో ఐదుగురు , అంతకంటే ఎక్కువ మంది గుమికూడటాన్ని నిషేధించారు. ఈ ఆంక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అమలులో ఉంటాయని తెలిపారు .పరీక్షా కేంద్రాల సమీపంలో కర్రలు, రాళ్లు, ఆయుధాలు వంటి ప్రమాదకర వస్తువులు కలిగి ఉండటం, పరీక్షలకు సంబంధించిన నిషేధిత పత్రాలు తీసుకెళ్లడం నేరమని పోలీసులు హెచ్చరించారు. పరీక్షల సమయంలో కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లు తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు.విధుల్లో ఉన్న పోలీసులు, సైనిక సిబ్బంది, విద్యాశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ,అంత్యక్రియల ఊరేగింపులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

కౌడిపల్లీ ప్రజా జ్యోతి మార్చి 12: కౌడిపల్లి మండలంలోని రాయిలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు,



హాల్ టికెట్ కవర్లను రాయిలపూర్ ఉపసర్పంచ్ సంతోష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు ఉపసర్పంచ్ సంతోష్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి, మాజీ సర్పంచ్ సంజీవులు, దొంతుల దుర్గయ్య, నర్సింలు, సత్యనారాయణ, రాంరెడ్డి, శంకర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి సలీం, ప్రవీణ్, కుమార్, రాజు, నందు, రవి, ఉపాధ్యాయులు కవిత, జగదీష్, అనిల్ ప్రసాద్ రెడ్డి, కృష్ణవేణి, లక్ష్మి, దీపిక, కృష్ణమూర్తి, పీఈటి కృష్ణ గౌడ్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి

- ఎన్ హెచ్ ఎం లకు కు సరిపడా నిధులు కేటాయించాలి
- 6 నెలల పి ఆర్ సి వెంటనే విడుదల చేయాలి
- ఎమ్మెల్యే పి ఏ కు వినతి పత్రం అందజేత

దుబ్బాక ప్రతినిధి , మార్చి 12 (ప్రజా జ్యోతి): ఆశ వర్కర్ లు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో వాటిని దుబ్బాక ఎమ్మెల్యే మాట్లాడి తక్షణమే వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని సిఐటియు అనుబంధ సంస్థ ఆశా వర్కర్స్ జిల్లా కోశాధికారి సిహెచ్ భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పీఏ జనార్ధన్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో



సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పేద బడుగు బలహీన ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారనీ,వీరంతా మహిళలు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికులున్నారని తెలిపారు.నేటికి మాకు ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనీసం గ్యారెంటీ ఫిక్సిడ్ వేతనం కూడా ఇప్పటివరకు నిర్ణయం చేయలేదన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటింది అయినా నేటికి వేతనాలు పెంచలేదు.50 లక్షల ఇన్సూరెన్స్,50వేల మట్టి ఖర్చులు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చినా,ఇంకా అమలు చేయటం లేదనీ విమర్శించారు.పి.ఆర్.సి. ఎరియర్స్,లెప్రసీ,పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉంటున్నాయనీ,వీటికి తోడు పారితోషికాలు కూడా ప్రతి నెలా రావటం లేదనీ అన్నారు.దీంతో ఆశా వర్కర్లు అనేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఆశా వర్కర్లకు రూ.18,000/–ల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలనీ,జనవరి,ఫిబ్రవరి రెండు నెలల పారితోషికాలు వెంటనే చెల్లించాలనీ డిమాండ్ చేశారు.ఆశా లకు కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.1500/–ల పారితోషికాలను వెంటనే అమలు చేసి 2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పి.ఆర్.సి. ఎరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు.ఈ సమస్యల పరిష్కారం కొరకు అసెంబ్లీ సమావేశాలలో స్థానిక ఎమ్మెల్యే చర్చించాలని ప్రభుత్వం కూడా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు శ్యామల,సంతోషి,శారద, స్వరూప,చంద్రకళ,నాగారాణి, లత, సుజాత, లక్ష్మి,భారతమ్మ, మణెమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకం
### ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన

సిద్దిపేట , మార్చి 12 ,(ప్రజాజ్యోతి) :



గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సిద్దిపేట కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘ భవనంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై మున్సిపల్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, వివిధ శాఖల అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి పంపిన వీడియో సందేశాన్ని ప్రాజెక్టర్ ద్వారా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులకు పూర్తి అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో విద్య, వైద్యం, పారిశుధ్యం తదితర రంగాల్లో కూడా అనేక అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజా సేవనే పరమ ధ్యేయంగా భావించి సమాజాన్ని దేవాలయంగా గుర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమాన్ని దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. పరిశుభ్రత, ఆరోగ్యం, రోడ్డు భద్రత, రైతు సంక్షేమం, విద్య, యువజన క్రీడలు, మహిళల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక



కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, ప్లాస్టిక్ నిషేధం, స్టీల్ బ్యాంక్ ఏర్పాటు, సోలార్ వినియోగం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, వ్యవసాయం, పట్టణాభివృద్ధి, పౌరసరఫరాలు, రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూలన, శాంతి భద్రతలు, విద్యుత్, పర్యావరణం, ఇందిరమ్మ గృహాలు వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రాజెక్టర్ ద్వారా వివరమైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి దశరథ్, జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజా రాణి, అదనపు డీసీపీ కుషాల్కర్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 10 వ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి ఖేడ్ డివిజన్ వ్యాప్తంగా ఇద్దరు ఫ్లైయింగ్ స్క్వాడ్, 16 సిట్టింగ్ స్క్వాడ్

నారాయణఖేడ్, (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతంలో శనివారం నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి తెలిపారు.గురువారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ.... డివిజన్ పరిధిలో 10వ తరగతి పరీక్షల నిమిత్తం 16 కేంద్రాలను ఏర్పాటు చేశామని, అత్యధికంగా నారాయణఖేడ్ మండలంలో 8 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామని, డివిజన్ వ్యాప్తంగా ఇద్దరు ఫ్లైయింగ్ స్క్వాడ్,కేంద్రానికి ఒక్కరు చొప్పున వ్యవసాయ శాఖకు చెందిన 16 మంది ఏ ఈ ఓ లను సిట్టింగ్ స్క్వాడ్ లుగా నియమించడం జరిగిందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ గా సివిల్ సప్లై శాఖకు చెందిన,నిజాంపేట మండల ఉప నాయబ్ తహసీల్దార్ లను నియమించడం జరిగిందన్నారు.పరీక్షల సందర్భంగా మాస్ కాపింగ్ జరుగకుండా చర్యలు తీసుకోవడానికి ఫ్లయింగ్,సిట్టింగ్ స్క్వాడ్,పరీక్ష కేంద్రాల ప్రధానోపధ్యాయులు మరియు డీఏ స్పీ లతో శుక్రవారం సమావేశం నిర్వహించనున్నామన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల జిరాక్స్ కేంద్రాలు పరీక్ష ముగిసే వరకు మూసి ఉంచాలని, విద్యార్థులు మాస్ కాపింగ్ కు పాల్పడిన, ఇన్విజిలెటర్లు కాపింగుకు సహకరించిన వారిపైన చర్యలు తీసుకుంటమన్నారు.

## సరస్వతి నిలయంలో నలుపు తెలుపుల వ్యత్యాసం
### నల్ల ముఖాలకు చదువెందుకు.. ఏఎన్ఎం అవమానకర వ్యాఖ్యలు
### ఖంగుతిన్న తల్లి తండ్రులు.. జిల్లా కలెక్టర్ కు పిర్యాదు

మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి ):మార్చి 12 : ప్రతి ఒక్కరు విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విద్యార్థిని విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాలను మంజూరు చేస్తూ సకల సౌకర్యాలు కల్పిస్తుంది. కాగా విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన సంబంధిత ఏఎన్ఎం ల తీరు మెదక్ జిల్లా కేంద్రం లో ఇష్టా రీతిగా రాజ్యమేలుతుంది. అధికారుల పర్యవేక్షణ లోపమా వసతి గృహంలో విద్యార్థులు చదువుకోవడమే శాపమా అర్థం కాని స్థితి నెలకొంది. నల్లగా ఉన్న విద్యార్థి పై గురుకుల పాఠశాలలో ఏఎన్ఎం అవమానపరిచే వ్యాఖ్యలు చేసింది. కిడ్నీ స్టోన్ తో ఇంటికి వెళ్లిన విద్యార్థిని గురుకుల పాఠశాలలోకి అనుమతి ఇవ్వడానికి అడ్డు చెప్పడమే కాకుండా, జంగిల్ నుంచి వచ్చిన వారిని ఎందుకు తీసుకుంటారో టీసీ ఇచ్చి పంపాలని విద్యార్థితో పాటు తల్లిదండ్రులపై చేసిన వ్యాఖ్యలతో అవమానకర పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఆ విద్యార్థి తల్లిదండ్రులు మీడియాను ఆశ్రయించిన ఘటన మెదక్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్లో జరిగింది. బాధితులు గురువారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కొల్చారం మండలం నాయిని జలాల్ పూర్ కు చెందిన ఎల్లం, జ్యోతి దంపతుల కుమార్తె మనస్విని మెదక్ లోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతోంది. ఫిబ్రవరి 20న కడుపు నొప్పి రావడంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. స్కూల్ కు వెళ్లిన తల్లిదండ్రులు విద్యార్థిని మనస్వినిని ఆసుపత్రికి తీసుకెళ్లి వెద్యం చేయించారు. స్వల్పంగా కిడ్నీ స్టోన్ ఉందని, నీళ్లు ఎక్కువగా తాగితే సరిపోతుందని వైద్యులు చెప్పడంతో మళ్లీ స్కూల్ కు వెళ్లారు.అయితే కిడ్నీలో స్టోన్ పూర్తిగా తగ్గాకే రావాలని చెప్పారు. దీంతో స్కూల్లో చేర్పించి వెళ్లిపోయారు. మళ్లీ అస్వస్థతకు గురి కావడంతో తల్లిదండ్రులు స్కూల్ కు వచ్చారు. అదే స్కూల్లో ఉన్న ఏఎన్ఎంను నొప్పి గురించి అడిగితే తిక్కగా సమాధానం చెప్పినట్లు తల్లిదండ్రులు తెలిపారు. "జంగిల్ నుంచి వచ్చే వారిని స్కూల్లో ఎందుకు చేర్చుకుంటారు?" అని తల్లిదండ్రుల ముందే అనడంతో తీవ్ర అవమానంగా భావించారు. టీసీ ఇచ్చి పంపేయాలని చెప్పడం వివాదానికి దారితీసింది. విద్యార్థితో పాటు తల్లిదండ్రులు నల్లగా ఉండడం వల్లనే



ఏఎన్ఎం ఈ విధంగా వ్యాఖ్యలు చేసినట్లు వారు చెబుతున్నారు. అయినప్పటికీ స్కూల్లో చేర్చుకోవాలని బ్రతిమాలినా, కిడ్నీలో స్టోన్ తగ్గినట్టు డాక్టర్ సర్టిఫికెట్ తీసుకువస్తేనే జాయిన్ చేసుకుంటామని ప్రిన్సిపాల్ తో పాటు సిబ్బంది చెప్పినట్లు విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నా రు.విద్యార్థి నల్లగా ఉండడం వల్లే స్కూల్లో చేర్చుకోకుండా అవమానకరంగా మాట్లాడారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎన్ఎంతో పాటు స్కూల్లో చేరకుండా అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ విషయం పై ప్రిన్సిపల్ తారా సింగ్ మాట్లాడుతూ, అలా మాట్లాడటం తప్పేనని, విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం వల్ల విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యత పెరుగుతుంది: ఎమ్మెస్ శ్రీనిధి

ములుగు,మార్చి 12 (ప్రజా జ్యోతి) ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందని, అలాగే బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దబడతారని ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనిధి పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రమైన ములుగు సమీపంలో గల అటవీ కళాశాల మరియు పరిశోధన సంస్థలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఓరియంటేషన్ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్



శ్రీనిధి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ విశ్వవిద్యాలయ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ చిన హాజరై వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు సేవ భావాన్ని అలవర్చుకోవాలని,విద్యతో పాటు సమాజం కోసం తీవ్రంగా పనిచేయాలని,సమాజ అభివృద్ధిలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాత్ర గణనీయమైందని అన్నారు.విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యొక్క లక్ష్యాలను ఉద్దేశాల గూర్చి వివరించారు.విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధిలో పాత్ర కేందని విద్యార్థులు సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందని, బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దబడతారని,అంతేకాకుండా టీం వర్క్ చేయడం అలవాటు అవుతుందని వివరించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకొని సుస్థిరమైన పరిష్కారాలను కనిపెట్టాలని కోరారు.

## ప్రజాపాలన 99 రోజుల సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, సీపీఆర్ శిక్షణ

కౌడిపల్లి ప్రజాజ్యోతి, మార్చి 12 కౌడిపల్లి మండలం తునికి గ్రామంలోని ఎంజేపీటిబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్ పాఠశాల & జూనియర్ కాలేజీలో ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమం సందర్భంగా గురువారం ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో




డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. సృజనా ఆధ్వర్యంలో ఆర్‌బీఎస్‌కే వైద్య బృందం పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిని పరిశీలించి అవసరమైన సూచనలు అందించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించేందుకు ఉపయోగపడే సీపీఆర్ (CPR) విధానంపై విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి. హరిబాబు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని వైద్య అధికారులు తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చీకుర్తి పాఠశాలకు సామాగ్రి అందజేత

న్యాల్కల్ మార్చి 12 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీకుర్తిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల సామాగ్రిని అందజేశారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పాఠశాలకు అవసరమైన విద్యాసామాగ్రిని అందజేశారు. పాఠశాల అభివృద్ధికి రోటరీ క్లబ్ చేస్తున్న సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.అలాగే పాఠశాలకు సామాగ్రి అందజేసిన రోటరీ క్లబ్ సభ్యులకు, సహకరించిన గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, అడవి రెడ్డి మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**పరిగి, మార్చి 12 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 14 నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు కొరకు పరిగి మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి ఎం. అంజయ్య తెలిపారు. మండల పరిధిలో మొత్తం 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ పరీక్షలకు మండలంలో మొత్తం 1,358 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. అందులో రెగ్యులర్ విద్యార్థులు 936 మంది, ప్రైవేట్ విద్యార్థులు 422 మంది ఉన్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 83 మంది ఇన్విజిలేటర్లు, 7 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, అలాగే 7 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు నియమించినట్లు పేర్కొన్నారు. రాబోయే పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని మండల విద్యాధికారి ఎం. అంజయ్య తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకుని, నియమ నిబంధనలు పాటిస్తూ పరీక్షలు రాయాలని ఆయన సూచించారు.

## డీ.ఎల్.ఎడ్ ప్రవేశాలకు టిజిడి ఇఇ సెట్ -2026 నోటిఫికేషన్ విడుదల

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 12(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలు, ప్రైవేట్ అన్-ఎయిడెడ్ ఎలిమెంటరీ టీచర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్లలో అకాడమిక్ బ్యాచ్ 2026--2028కు రెండు సంవత్సరాల డీ.ఎల్.ఎడ్ (డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్)తో పాటు డి.పి.ఎస్.ఇ (డిప్లొమా ఇన్ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్) కోర్సుల్లో ప్రవేశాల కోసం టీజీ డి ఈఈ సెట్ -2026 నోటిఫికేషన్ విడుదలైంది. ప్రవేశ పరీక్ష కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో మే 21, 22 తేదీలలో నిర్వహించబడుతుంది. అర్హులైన అభ్యర్థులు మార్చి 15 నుండి ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు రూ.450, ఇతర అభ్యర్థులకు రూ.500గా నిర్ణయించారు. పూర్తి వివరాలు, అర్హతలు, సిలబస్ దరఖాస్తు విధానం అధికారిక వెబ్‌సైట్ https://deecet.cdse.telangana.gov.inలో అందుబాటులో ఉంటాయని వికారాబాద్ ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ కె. రామాచారి తెలిపారు. ఇతర వివరాల కోసం 8317567404, 7780740880 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

## లైసెన్స్డ్ సర్వేయర్ల సమస్యలు అసెంబ్లీలో లేవనెత్తుతాం - కేటీఆర్



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 12 (ప్రజాజ్యోతి) :** లైసెన్స్డ్ సర్వేయర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని నంది నగర్ నివాసంలో వికార్‌బాద్ జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన లైసెన్స్డ్ సర్వేయర్లు కేటిఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో సర్వేయర్లు వినతిపత్రాన్ని కేటిఆర్ కు సమర్పించారు. సమస్యలను శ్రద్ధగా విన్న కేటిఆర్, వాటిని అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, బిసి కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్, వికార్‌బాద్ బిఅర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్‌తో పాటు జిల్లాకు చెందిన లైసెన్స్డ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఐ.ఎన్.టి.ఎస్.ఓ పరీక్షలో తళుక్కుమన్న శ్రీ చైతన్య ఖల్సా బ్రాంచ్ విద్యార్థులు




**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి12 (ప్రజాజ్యోతి) :** హయత్‌నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్ ఖాల్సా క్యాంపస్ ( సీబీఎస్సీ అనుబంధం) విద్యార్థులు ఐఎన్‌టిఎస్ఓ ఫైనల్ లెవల్ పరీక్షలు 2025--26లో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు గౌరవం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దిల్సుక్నగర్ జోన్ ఏజీఎం శ్రీ ఎం. వెంకట్ రెడ్డి ల్యాప్‌టాప్, ట్యాబ్ బహుమతులను అందజేశారు. జితిన్ సాయిరామ్ (4వ తరగతి ఏ సెక్షన్) ల్యాప్‌టాప్ సాధించగా, కూన్ రెడ్డి యశ్వంత్ (జ3 దీ) ట్యాబ్‌ను అందుకున్నారు.ఇదే పరీక్షలో ఖాల్సా బ్రాంచ్ విద్యార్థులు మొత్తం 146 బహుమతులు సాధించారు.ఇందులో 1 గ్రాండ్ ప్రైజ్,1 ఫస్ట్ ప్రైజ్, 2 సెకండ్ ప్రైజ్‌లు,2 థర్డ్ ప్రైజ్‌లు, 3 ఫోర్త్ ప్రైజ్‌లు, 3 ఫిఫ్త్ ప్రైజ్‌లు, 1 స్పెషల్ ప్రైజ్, 54 కన్సోలేషన్ ప్రైజ్‌లు 79 గోల్డ్ మెడల్స్ ఉన్నాయి.ఈ సందర్భంగా ఏజీఎం ఎం. వెంకట్ రెడ్డి విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ,వారి విజయానికి కృషి చేసిన కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులను కూడా ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సీబీఎస్ఈ కోఆర్డినేటర్ జె. రవికుమార్, ప్రైమరీ కోఆర్డినేటర్ రుబీనా, ప్రిన్సిపల్ బి.ససికళ,వైస్ ప్రిన్సిపల్ సంతోష్,డీన్ ఉమాకాంత్,ఇన్‌చార్జ్‌లు రాజశేఖర్,అరుణ,ఏవో శేఖర్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.పాఠశాల యాజమాన్యం విద్యార్థుల విజయకేతనం పై హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది. పరీక్షలో ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య స్కూల్ ఖాల్సా క్యాంపస్ విద్యార్థులకు ల్యాప్‌టాప్,ట్యాబ్ బహుమతులు దిల్సుఖ్నగర్ జోన్ ఏజీఎం ఎం వెంకట్ రెడ్డి చేతుల మీదుగా అందజేసి విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్లు, ప్రిన్సిపల్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అటెండర్ సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనాలు



కుంట్లూరు హైస్కూల్లో 10వ తరగతి హాల్ టికెట్ల పంపిణీ సందర్భంగా కార్యక్రమం



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 12 (ప్రజాజ్యోతి) :** కుంట్లూరు గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో హాల్ టికెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ క్రమంలో ప్రభుత్వ హైస్కూల్ లో అటెండర్ గా విధులు నిర్వర్తిస్తున్న ముస్లిం సోదరుడు సయ్యద్ అన్వర్ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు తన సొంత డబ్బులను వెచ్చించి అన్నీ తానై దగ్గరుండి రుచికరమైన వెజ్ బిర్యానీ భోజనంతో పాటుగా ప్రతి విద్యార్థికి అరటి పండ్లను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పర్యవేక్షణలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సయ్యద్ అన్వర్ అంటే తమ దృష్టిలో కేవలం అటెండర్ మాత్రమే కాదని, విద్యార్థులు తప్పు చేస్తే దండించే తండ్రిగా,వారు ఏదైనా మంచి పని చేస్తే గుండెలకు హత్తుకుని దీవించే తల్లిగా ద్విపాత్రాభినయం పోషిస్తాడన్నారు. మాట కఠినంగా ఉన్న మనసు వెన్నతో సమానం అన్నారు. తుక్కుగూడ సమీపంలోనే మంకల్, ఎల్బీనగర్, హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్‌గా విధులు నిర్వర్తించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల చేత అభినందనలు అందుకున్నారన్నారు. ప్రస్తుతం కుంట్లూరు ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వర్తిస్తూ విద్యార్థులను సన్మార్గంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు.తాజాగా ఆయన తను నడుపుతున్న బైకును మరో బైక్ ఢీకొట్టడంతో సయ్యద్ అన్వర్ కు గాయాలైన లెక్కచేయకుండా మనసు తన విధులకు హాజరు కావడం పాఠశాల విద్యార్థులపై ఆయనకున్న అభిమానానికి నిదర్శనం అన్నారు.తమ పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు పరీక్షలు మంచిగా వ్రాసి ఉత్తీర్ణులై చదువుకున్న పాఠశాలకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. అనంతరం ఉపాధ్యాయురాలు అరుణ సురేఖ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ కనబరచి వారికి విద్యను బోధించడం జరిగిందని, పదవ తరగతి అనేది విద్యార్థుల భవిష్యత్తుకు మొదటి మెట్టు అని,ఆ మెట్టును అధిగమిస్తే జీవితంలో ఎన్నో అద్భుతాలు చూడవచ్చు అన్నారు. హై స్కూల్ అటెండర్ గా విధులు నిర్వర్తిస్తున్న సయ్యద్ అన్వర్ విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయడం అనే ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం అభినందనీయమన్నారు. అనంతరం అటెండర్ సయ్యద్ అన్వర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ తన చేతుల మీదుగా కడుపునిండా రుచికరమైన భోజనాన్ని అందించాలని తన చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలన్నదే తన ఆశయమన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామ్మోహన్ రెడ్డి, మురళీకృష్ణ,సతీష్, రమాదేవి,శ్రీదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై శిక్షణ







**వికారాబాద్, మార్చి 12 ప్రజాజ్యోతి :** ప్రజల సమస్యల పరిష్కారానికి 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ పట్టణంలోని నర్సింగ్ ఫంక్షన్ హాల్‌లో సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు కోసం శిక్షణ మరియు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజారంజక పరిపాలన కొనసాగుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, చైర్మన్లు, కౌన్సిలర్లకు ఈ శిక్షణ ద్వారా విధులు, బాధ్యతలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధుల సహకారం అవసరమన్నారు. తాండూర్ ఎమ్మెల్యే బయ్యాని మనోహర్ రెడ్డి పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహమేహర, అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్ సీసీ పైప్ లైన్‌తో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 12 (ప్రజాజ్యోతి) :** భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని డివిజన్ లో మౌలిక వసతులు కల్పిస్తామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.శేరిలింగంపల్లి డివిజన్... గోపినగర్, నెహ్రూనగర్ లలో డ్రైనేజీ పైప్ లైన్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారమే ద్యేయంగా ముందుకు వెళుతున్నామని, పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు అలాగే మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చొరవతో డివిజన్ అభివృద్ధిలో పనులు చేపడుతున్నట్లు తెలిపారు.అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని అన్నారు. అందులో భాగంగా యుద్ధప్రాతిపదికన ప్రత్యేక చొరవతో ఎన్నో ఏళ్ల క్రితం వేసిన ఓపెన్ నాలాల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వాటి స్థానంలో ఆర్ సీసీ పైప్ లైన్ వేయించి శాశ్వత పరిష్కారంగా పనులను ప్రారంభిస్తున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.కాలనీలలో మౌలిక వసతులు కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ.. కాలనీలను, బస్తీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తూ సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే ప్రథమ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం శ్రీహరి,మాజీ కౌన్సిలర్ రాజేశ్వర్మ, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, దేవులపల్లి శ్రీకాంత్, గఫూర్, రవీందర్, సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహ, మహేందర్ సింగ్, దస్తగిర్, బబ్లు, సాయి, అలీం, రాంచందర్, శివ, వెంకటయ్య, హరీష్, సలీం, ఉమా, సాయికిరణ్, విజయ్, వెంకట్, నాందేవ్, సాయికిరన్ గౌడ్,సంతోష్ గౌడ్, శ్రీనివాస్, ప్రసాద్, మహిళలు గిరిజ, శాంత, లక్ష్మి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ చేతుల మీదుగా గోడ గడియారాలు ఆవిష్కరణ



- ఇంటి ఇంటికి కెసిఆర్ చిత్రపటం..
- గడపగడపకు బీఆర్ఎస్ జెండాలి
- కుటుంబానికి ఒక గోడ గడియారం....
- చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి

**శేరిలింగంపల్లి, మార్చ్ 12 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం కొత్తగా ఏర్పడిన చందానగర్ మరియు దీప్తి శ్రీ నగర్ డివిజన్‌లో ఇంటి ఇంటికి కెసిఆర్ చిత్రపటం, గడపగడపకు బీ ఆర్ ఎస్ జండా, కుటుంబానికి ఒక గోడ గడియారం మహిళ దినోత్సవం సందర్భంగా అందచేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమాన్ని కేటీఆర్, శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు చేతులమీదుగా గోడ గడియారాలను ఆవిష్కరించడం జరిగినది. త్వరలోనే ఈ రెండు డివిజన్లో ప్రతి ఇంటికి కేసీఆర్ ఫోటో, బీఆర్ఎస్ జండా,నవతారెడ్డి ఫోటోతో ఉన్న గడియరాలని కుటుంబానికి ఒక్కటి చొప్పున అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రకాష్, సలీం, గౌస్, చందర్ రావు, ప్రమోద్, అనంత రెడ్డి,శభనా,బాబా తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోతున్న కోహెడ రైతులకు తక్షణమే న్యాయం చేయాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 12 (ప్రజాజ్యోతి) :** తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడలో నిర్మిస్తున్న అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నిర్మాణం కోసం పేద ప్రజల భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడంతో గురువారం భూములు కోల్పోయిన రైతులకు మద్దతుగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి గా ఆధ్వర్యంలో చేపట్టిన భూముల పరిశీలనకు భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసారు.ఈ సందర్భంగా మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్,ఎలిమినేటి నరసింహ రెడ్డి,బిజెపి నాయకులు, రైతులతో కలిసి ఆ భూములను పరిశీలించడం జరిగింది. అనంతరం మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఎస్సీ, బీసీ రైతులు సాగు చేసుకుంటున్న భూములను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకోవడంతో రైతులు ఎంతో ఆవేదనకు గురవుతున్నారని వారు అన్నారు. ఆ భూముల సాగుపైనే అధారపడి జీవిస్తున్న ఎంతో మంది రైతుల కుటుంబాలు ఈ రోజు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు భారతీయ జనతా పార్టీ ఏనాడూ వ్యతిరేకం కాదని.. కానీ అభివృద్ధి పేరిట రైతులకు అన్యాయం చేయడం సరికాదని హితవు పలికారు.

ఈ ప్రభుత్వం స్పందించి రైతులకు తక్షణమే తగిన కాంపెన్సేషన్‌తో పాటు హౌసింగ్ ప్లాట్స్ కేటాయించి న్యాయం చేయాలని బిజెపి తరపున డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు బిజెపి అండగా ఉంటుందని.. ఏ ఒక్క రైతు కూడా అధైర్యపడాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా వారు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త రామ్ రెడ్డి, బాచిగాళ్ళ రమేష్, కొంద్రు పురుషోత్తం, కందాల బల్దేవ్ రెడ్డి, కరాడి శ్రీలత అనిల్, బిక్షపతి, యూసుఫ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆధైర్య పడొద్దు నేనున్నాను

### బుయ్యాని శ్రీనివాసరెడ్డి

**బషీరాబాద్ మార్చ్ 12 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మాజీ సర్పంచ్ ప్రియాంక శ్రావణ్ శాస్త్ర చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న సందర్భంగా అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న అజీజ్‌ను గురువారం ఆర్‌బిఎల్ సి ఈ ఓ బుయ్యాని శ్రీనివాసరెడ్డి వారి ఇంటికి వెళ్లి పరమార్శించాడు. ఈ సందర్భంగా వారు వారికి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని చెప్పారు ఆధైర్య పడవద్దు నేను ఉన్నానని ధైర్యం చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## 13వ వార్డులో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం

**- ఓటర్లు ధ్రువీకరణ పత్రాలతో సహకరించాలి : కౌన్సిలర్ సమీన మీర్ తాహేర్ అలీ**

**పరిగి, మార్చి 12 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలో జిల్లా కలెక్టర్ వికారాబాద్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ ధ్రువీకరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని 13 వార్డులలో ఓటర్లు తమ ధ్రువీకరణ పత్రాలతో బీఎల్ఓలను సంప్రదించవచ్చని లేదా బీఎల్ఓలు ఇంటింటికి వచ్చి నమోదు ప్రక్రియ చేపట్టినప్పుడు అవసరమైన పత్రాలను అందజేసి సహకరించాలని 13వ వార్డు కౌన్సిలర్ సమీన మీర్ తాహేర్ అలీ తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా ఓటర్లు తమ ఎస్ఐఆర్ 2002 సంవత్సరపు ఓటర్ జాబితాలో ఉన్న పేరు వివరాలు, అలాగే 2005 ఎస్ఎస్ఆర్ ఓటర్ లిస్ట్ నంబర్లను సమర్పించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను తమ వద్ద సిద్ధంగా ఉంచుకుని అధికారులు అడిగినప్పుడు చూపించాలని సూచించారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ సక్రమంగా పూర్తి కావడానికి ప్రతి ఓటరు సహకరించాలని ఆయన కోరారు.

## బిజెపి అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్‌కు శుభాకాంక్షలు

**బిజెపి సీనియర్ నాయకులు గుండు గణేష్ ముదిరాజ్**



**శేరిలింగంపల్లి, మార్చ్ 12 (ప్రజాజ్యోతి) :** మియాపూర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన రవి కుమార్ యాదవ్ ను మియాపూర్ డివిజన్ కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రవికుమార్ యాదవ్ బిజెపి పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఈ పదవి ఇచ్చినందుకు అధిష్టాన వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన అండదం డలతో మేము మరింత ఉత్సాహంగా పనిచేస్తామని గణేష్ ముదిరాజ్ అన్నారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం,ప్రజా సమస్యలు,రాబోయే పార్టీ కార్యక్రమాలపై సవివరంగా చర్చించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వశీ దృష్టికి తీసుకెళ్లడంలో బీజేపీ నాయకులు ఎప్పటికప్పుడు ముందుండి పని చేస్తారని తెలిపారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని మరింత బలపరచడానికి కలిసి కట్టుగా పనిచేయాలని రవికుమార్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సారా రాము,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్‌గా బాల్ద అశోక్



**శేరిలింగంపల్లి,మార్చ్ 12 (ప్రజాజ్యోతి):** బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు,అఖిల భారత కనీస వేతన సంఘం మాజీ సభ్యులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నేపథ్యంతో ఎన్నో సేవాకార్యక్రమాలు చేసిన బాల్ద అశోక్ బీజేపీ రాష్ట్ర ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్‌గా నియమితులయినారు.ఈ సందర్భంగా బాల్ద అశోక్ మాట్లాడుతూ... సమాజంలో అనేక రంగాలలో ఉన్న ప్రొఫెషనల్స్‌కు నరేంద్రమోడీ కేంద్రప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించి పార్టీ లోకి ఆహ్వానిస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రొఫెషనల్స్ ని బిజెపి వైపు అడుగులు వేయించి పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తానని అన్నారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బిజెపి రాష్ట్ర జాతీయ నాయకత్వానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధిలో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పాత్ర కీలకం

**జిల్లాను అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుదాం**
**పరిపాలన విధానంపై అవగాహన పెంచుకోవాలి**
**99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొనాలి**
**కార్పొరేటర్లు, కౌన్సిలర్ల శిక్షణలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

నగరం పట్టణాల అభివృద్ధిలో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పాత్ర కీలకమని, అందరం కలిసికట్టుగా జిల్లాను అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుదామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక" 90 రోజుల కార్యాచరణలో భాగంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పలు అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ శాఖలు ప్రజల కోసం అందించే సేవా కార్యక్రమాలు, పథకాల గురించి పి.పి.టి ద్వారా వివరించారు. మున్సిపల్ చట్టాలు, మున్సిపాలిటీలోని వివిధ విభాగాలు నిర్వహించే కార్యక్రమాలు, అధికారులు, సిబ్బంది విధులు, బాధ్యతలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ కార్పొరేటర్లు, వార్డు సభ్యులు ఎంత బాధ్యతగా ఉంటే ఆ పట్టణాలు అంతలా అభివృద్ధి చెందుతాయని అన్నారు. వివిధ విభాగాల ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ వార్డు స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలకు, సమస్యల పరిష్కారానికి ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. నిత్యం శానిటేషన్ విధానం పర్యవేక్షించాలని, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వార్డులను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల ఎదురుగానే పరిష్కారం కావాలని ఉద్దేశంతో మున్సిపాలిటీల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, దరఖాస్తుల పరిష్కారం చురుగ్గా సాగుతోందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు పాలుపంచుకుంటూ అంతిమంగా ప్రజా సేవే




లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు పౌరుల సేవలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అవినీతి రహిత పాలనతో ఆదర్శంగా నిలవాలని సూచించారు. మున్సిపల్ చట్టాలపై అవగాహన పెంచుకొని ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ప్రతి కార్పొరేటర్ డివిజన్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ మున్సిపల్ చేపట్టే పనులను పర్యవేక్షించాలని కోరారు. వేసవి దృష్ట్యా తాగునీరు వృధా చేయకుండా అవగాహన కల్పించాలని, ఎక్కడైనా పైపు లైన్ మరమ్మతులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రజా పాలన ప్రగతి ప్రాణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతి కార్పొరేటర్ డివిజన్లో పర్యటించి సమస్యలను గుర్తించాలని తెలిపారు. ప్రజల నుండి సమస్యలు తెలుసుకుని అధికారులతో చర్చించి పరిష్కారం అయ్యే విధంగా చూడాలని తెలిపారు. ప్రజాపాలనలో మున్సిపాలిటీలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు పరిష్కారం పరిష్కరించడం మంచి విషయమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు శిక్షణను సద్వినియోగం



చేసుకొని ప్రజలకు మరింత సేవ అందించాలని తెలిపారు. డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ కరీంనగర్ మున్సిపల్ ఎలక్షన్ లో 66 స్థానాలకు గాను 46 మంది కొత్తగా ఎన్నికైన వారు ఉన్నారని తెలిపారు. ఇలాంటి శిక్షణ వారికి ఉపయోగకరమని అన్నారు. కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లు డివిజన్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలని అన్నారు. నగరంలో మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మున్సిపల్ సమస్యలకు సంబంధించి ప్రజలు ఇచ్చిన అర్జీలు ఏ దశలో ఉన్నాయో తెలుసుకునేందుకు మున్సిపల్ డాష్ బోర్డులో సమాచారం సూచించాలని అన్నారు. దీనివల్ల జవాబుదారీతనం పెరుగుతుందని తెలిపారు. కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లకు మున్సిపల్ చట్టాలు, వ్యవస్థ, విభాగాలు వాటి పనితీరుపై అవగాహన చాలా ముఖ్యమని అన్నారు. దీనివల్ల ప్రజలకు మరింత చేరువై సేవ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన శిక్షణలో ప్రభుత్వ సేవలు, మున్సిపల్ చట్టాలు, కార్పొరేటర్ల విధులు, బాధ్యతలు గురించి స్పష్టంగా శిక్షణ ఇస్తున్నామని, నూతన కార్పొరేటర్లు కౌన్సిలర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, హుజురాబాద్ మునిసిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని, వైస్ చైర్పర్సన్ గూడూరి అంజలి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ మహమ్మద్, చొప్పదండి మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత, వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస, మున్సిపల్ కమిషనర్లు సయ్యద్ ముసాబ్ అహ్మద్, మనోహర్, మహమ్మద్ ఆయాజ్ పాల్గొన్నారు

## ఎనిమిదేళ్ల బాలుడికి అరుదైన దవడ క్యాన్సర్ నయం

### యశోద హాస్పిటల్స్ వైద్యుల అద్భుత చికిత్స

కరీంనగర్ టౌన్, మార్చి 12( ప్రజాజ్యోతి )
నగరంలోని సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ వైద్యులు ఎనిమిదేళ్ల బాలుడికి సోకిన అరుదైన దవడ క్యాన్సర్‌కు విజయవంతంగా చికిత్స అందించినట్లు సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కె. శ్రీకాంత్ తెలిపారు . గురువారం నగరంలోని యశోద హాస్పిటల్ లో ఏర్పాటు




చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా తీవ్రమైన దవడ వాపు, నొప్పితో బాధపడుతున్న బాలుడిని పరీక్షించగా, దవడ ఎముక లోపల అత్యంత అరుదైన 'రాబ్డోమియోసార్కోమా' కణితి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.
'రైట్ హెమీ–మ్యాండిబ్యులెక్టమీ' శస్త్రచికిత్స ద్వారా కణితిని తొలగించినట్లు పేర్కొన్నారు. అనంతరం ముఖ ఆకృతి దెబ్బతినకుండా 'ఫిబ్యులార్ గ్రాఫ్ట్' పద్ధతిలో దవడను పునర్నిర్మించామని. పిల్లల్లో ఇలాంటి క్యాన్సర్లు అరుదని, సకాలంలో గుర్తించి వివిధ విభాగాల నిపుణుల సమన్వయంతో చికిత్స అందించడం వల్ల బాలుడు కోలుకున్నాడని తెలిపారు. పిల్లల్లో దవడ వాపులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సత్యరెడ్డి, ఈఆర్ మేనేజర్ సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన స్కానింగ్ కేంద్రం ప్రారంభం

మెట్‌పల్లి, మార్చి 12 (ప్రజా జ్యోతి):
మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కానింగ్ కేంద్రాన్ని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. అదే సందర్భంగా మహిళల ఆరోగ్య రక్షణ కోసం హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలను పెంచడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని తెలిపారు. కొత్త స్కానింగ్ కేంద్రం ద్వారా గర్భిణీలు, మహిళలు మరియు ఇతర రోగులు స్థానికంగానే అవసరమైన పరీక్షలు చేయించుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్, కౌన్సిలర్లు నరేష్, ప్రవీణ్, వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రామయ్యపల్లి అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

ధర్మారం,మార్చి12 (ప్రజాజ్యోతి న్యూస్):
మండలంలోని రామయ్యపల్లె గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ మూల మంగ మల్లేశం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మూల మంగ మల్లేశం మాట్లాడుతూ, మూడు సంవత్సరాలు




పైబడిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని గ్రామ ప్రజలను కోరారు.చిన్నప్పటి నుంచే విద్యాభ్యాసం ప్రారంభమైతే పిల్లల భవిష్యత్తు బాగుంటుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కొమ్మ పుష్పలత,ఆశా వర్కర్ మార్క తిరుమలతో పాటు గ్రామ మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు సహకరించండి

### - సర్పంచ్ చిందం మహేష్

రామగిరి, మార్చి 12 (ప్రజాజ్యోతి) :
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం పన్నూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో వ్యాపారస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిందం మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సెంటినరీ కాలనీకి చెందిన మాంసం విక్రయదారులు, ఇతర దుకాణదారులు పాల్గొన్నారు. సమావేశానికి రామగిరి ఎంపీడీవో బద్రి శైలజరాణి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాజ్‌కుమార్ హాజరై ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు



మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా షాప్ కాంప్లెక్స్ రోడ్డు వెంబడి ఉన్న వ్యాపారులు తమ దుకాణాల ముందు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎవరు చెత్తను రోడ్డు బయట వేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెత్తను నిర్లక్ష్యంగా పారబోసే వారిపై రూ.500 నుంచి రూ.1000 వరకు జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలకు వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. సమావేశంలో స్థానిక వ్యాపారులు తమ సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోరారు. అధికారులు స్పందిస్తూ గ్రామంలో శుభ్రత, సదుపాయాల మెరుగుదలకు గ్రామపంచాయతీతో కలిసి సమగ్ర చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## కిడ్నీ సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు...

### - మెడికవర్ వైద్యుల వెల్లడి

కరీంనగర్ బ్యూరో, మార్చి 12 (ప్రజాజ్యోతి )
కిడ్నీ సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే ప్రమాదం ఉందని మెడికవర్ నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్, యూరాలజిస్టు డాక్టర్ రవిశంకర్ అన్నారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా గురువారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో కిడ్నీ సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... శరీరానికి తగినంత నీరు తీసుకోకపోవడం వల్ల కిడ్నీలో రాళ్లు తయారవ ుతాయని, స్టోన్ చిన్న సైజులో ఉంటే ఎక్కువగా నీరు తీసుకోవడం వల్ల స్టోన్ పడిపోయే అవకాశం ఉందన్నారు. కిడ్నీలో రాళ్లు తయారై రెండు మూడు వారాలకంటే ఎక్కువ సమయం ఉండడం, నొప్పిని తట్టుకునేందుకు పెయిన్ కిల్లర్స్ వాడడం, బీపీ, షుగర్ కంట్రోల్‌లో లేకపోవడం, వంశపారంపర్యం వంటి కారణాలతో కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. నిర్లక్ష్యం చేయకుండా సర్జరీతో స్టోన్ తొలగించుకోవాలన్నారు. కిడ్నీ అంటే ఓన్లీ యూరిన్ పాస్ చేసేది మాత్రమే అనుకోవడం పొరపాటని, కిడ్నీ బీపీ కంట్రోల్ చేసేందుకు, రక్తం తయారు చేసేందుకు సహకరిస్తుందన్నారు. చిన్న వయస్సులో బీపీ వచ్చిందంటే అది కిడ్నీ పనితీరు సరిగా లేకపోవడమే కారణంగా చెప్పవచ్చన్నారు. కిడ్నీ సమస్యలు ఉన్న వారు ప్రారంభదశలోనే చికిత్స తీసుకుంటే నయం అవుతుందన్నారు. చాలా మంది కిడ్నీ డ్యామేజ్ స్టేజీలో వైద్యం కోసం వస్తున్నారని, అలాంటి వారిలో 50 శాతం మందికి డయాలసిస్ అవసరమవుతుందన్నారు. డయాలసిస్‌కు భయపడాల్సిన పనిలేదని, 10 సంవత్సరాల వరకు కిడ్నీని కాపాడవచ్చన్నారు. కిడ్నీ పూర్తిగా చెడిపోతే ట్రాన్స్‌ప్లాంటేషన్ ఒక్కటే మార్గమన్నారు. ట్రాన్స్‌ప్లాంటేషన్‌తో 20–25 సంవత్సరాల వరకు ఇబ్బంది ఉండదన్నారు. రెడ్ మీట్ తక్కువగా తినడం,




ధూమపానం, మద్యపానం మానేసి, తగినంత నీరుతాగడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే కిడ్నీ సమస్యలు దరిచేరవని తెలిపారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ పల్లవి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, ఆపరేషన్స్ మేనేజర్ సాయిచరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, హరీష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బదనకల్ గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

ముస్తాబాద్, మార్చ్ 12 ( ప్రజా జ్యోతి ):
బదనకల్ గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు. మండల పశు వైద్య అధికారి



డాక్టర్ నిఖిల ఆధ్వర్యంలో పశువులకు టీకాలు వేశారు.
ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సౌమ్య, సురేష్ గౌడ్ మరియు పశు వైద్య శాఖ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని పశుపాలకులు తమ పశువులకు టీకాలు వేయించుకొని ఈ కార్యక్రమానికి సహకరించారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యులు కావాలి


రాజన్న సిరిసిల్ల ప్రతినిధి,మార్చి 12 (ప్రజాజ్యోతి):
ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులు చురుకుగా భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. గురువారం తంగళ్లపల్లి మండలం జిల్లెలలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ పాలన, పథకాలు, విధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికను ఐదు దశల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఏప్రిల్ 2న గ్రామ సభలు, రెండో దశలో ఏప్రిల్ 16న మండల స్థాయి కార్యక్రమాలు, మూడో దశలో మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలు, నాలుగో దశలో మే 22న జిల్లా స్థాయి కార్యక్రమాలు, ఐదో దశలో జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికను సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 3న ప్రకటించగా, 6న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో 99 రోజుల కార్యాచరణపై సమీక్ష నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 573 ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. 3 లక్షల 91 వేల గ్యాస్ సిలిండర్లు రూ.500కే అందించామని, 46,492 మంది రైతులకు రూ.370 కోట్ల 75 లక్షల రుణమాఫీ జరిగిందని తెలిపారు. అలాగే లక్షా 26 వేల మంది రైతులకు రైతు భరోసా అందించామని, 22,554 నూతన రేషన్ కార్డులు జారీ చేశామని వెల్లడించారు. ప్రజాపాలనలో రాజ్యాంగం ప్రకారం స్థానిక



సంస్థల పాత్ర కీలకమని పేర్కొంటూ ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యులు కావాలని సూచించారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య పనులు, రోడ్లు, మురుగు కాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇంటి పన్ను తదితర పన్నులు వసూలు చేయాలని సూచించారు. చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్లను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాల భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేసి జూన్ 2లోగా పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలలు, హాస్టళ్లలో పారిశుధ్యం, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతున్నదా అనే విషయాలను పరిశీలించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి పోషకాహారం అందేలా చూడాలని చెప్పారు. రైతులు పంటల వైవిధ్యాన్ని పాటిస్తూ వాణిజ్య పంటలను సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా వైద్యాధికారి రజిత, మున్సిపల్ చైర్మన్లు రాజు, కళ, సిరిసిల్ల మరియు వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, పంచాయతీ అధికారి షరీఫుద్దీన్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ సునీత దేవి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సర్పంచ్ దుబ్బాక రజిత తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ మూత్రపిండాల దినోత్సవం.

వేములవాడ మార్చ్ 12 ప్రజా జ్యోతి.
మూత్రపిండాల,వ్యాధులు,రాకుండా,ఉండాలంటేచక్కనివ్యాయామంఆహారపు అలవాట్లే,మంచిమార్గం.. నీరుఎక్కువతీసుకోవడమేనివారణమార్గం. మానవునిశరీరంలో,ముఖ్యమైన,,ఒక్కభాగము. మూత్రపిండములుఇవిమానవుని యొక్కరక్తమునువడగట్టి,శుభ్రపరిచి,గుండెకు,పంపును.మానవుడు ప్రస్తుతపరిస్థితులలోఆహారపు అలవాట్లు, జంక్ ఫుడ్,ఆల్కహాల్ మద్యపానము,ధూమపానము,సరిగానీరుత్రాగకపోవడంవల్ల,శరీరంలో,నీటిశాతంతగ్గి,మూత్రంబయటకు సరిగా వెళ్లకకిడ్నీస్టోన్స్, తయారై మానవులకుఇబ్బందికర పరిస్థితులువస్తాయి. రోజుకు,మూడు,నుండి,నాలుగులీ



టర్లు,నీరుత్రాగుటవల్లమానవుని,మూత్రవిసర్జనసక్రమంగా,ఉంటుంది.రాళ్లుఅయ్యేఅవకాశంతక్కువగాఉంటుంది.ఉప్పుఎక్కువవాడడంవల్లచక్కెరఎక్కువవాడడంవల్ల,రక్తపోటువ్యాధి ,షుగర్వ్యాధి,వల్ల(కిడ్నీలు)మూత్రపిండాలుపాడయ్యే అవకాశంఉంటుంది.
సరిఅయినవ్యాయామము,మరియునీరుతాగడంవల్ల,సక్రమమైనభోజనంచేయడంవల్ల,కిడ్నీలమూత్రపిండాలని కాపాడుకోవచ్చు.

## బీసీ సాధికారిక సంగం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మెంగని మనోహర్ నియామకం

ముస్తాబాద్, మార్చి 12 ( ప్రజా జ్యోతి):
బీసీ సాధికారిక సంగం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మెంగని మనోహర్‌ను నియమించినట్లు బీసీ సాధికారిక సంగం రాష్ట్ర అధ్యక్షుడు డా. కొండా దేవయ్య తెలిపారు. ఈ నియామకాన్ని ఉత్తర తెలంగాణ జిల్లాల




అధ్యక్షుడు పొలాస నరేందర్ ఆధ్వర్యంలో ప్రకటించారు. ఈ సందర్భంగా స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు డా. కొండా దేవయ్య కి, ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు పొలాస నరేందర్ కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ కులాలను ఏకం చేస్తూ బీసీ హక్కుల సాధనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఒకవేళ ప్రభుత్వం బీసీలకు హామీ ఇచ్చినట్లుగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న సుమారు 136 బీసీ కులాల ప్రజలను ఏకం చేస్తూ బీసీల అభ్యున్నతి, హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం నిర్వహిస్తామని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. లేనిపక్షంలో బీసీ బిడ్డలను ఏకం చేసి రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.

## పన్నూర్ కేజీబీవీ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిడిఓ శైలజారాణి

### - విద్యార్థుల భోజన ఏర్పాట్లపై సమీక్ష
### - 10వ తరగతి విద్యార్థినులతో సమావేశం

రామగిరి, మార్చి 12 (ప్రజాజ్యోతి) :
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (KGBV) పాఠశాలను రామగిరి ఎంపీడీవో బద్రి శైలజరాణి స్థానిక సర్పంచ్ చిందం మహేష్ తొ కలిసి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఏమి వండుతున్నారో కుక్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యంగా ఉండాలని, శుభ్రతతో వండాలని, పోషకాహారం అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులతో ఎంపీడీవో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న పరీక్షల సిద్ధతపై వారితో చర్చించి, వారు ఎలా చదువుకుంటున్నారు, ఏ విషయాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనే అంశాలను తెలుసుకున్నారు. రాబోయే బోర్డు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు క్రమబద్ధంగా చదువుకోవాలన్నారు. కష్టపడి చదివితే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయని, ఈసారి పాఠశాల నుంచి 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని విద్యార్థినులను ప్రోత్సహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు అన్ని సౌకర్యాలు అందేలా గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని, విద్యార్థులు చదువులో విజయాలు సాధించాలని పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ అన్నారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై శ్రద్ధ చూపించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో పన్నూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రేమలతతో పాటు, వార్డు సభ్యులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెత్త రహిత డివిజన్ లక్ష్యం..

## 30వ వార్డు కౌన్సిలర్ దండి శ్రీజ..

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : ఏదులాపురం మున్సిపాలిటీలోనే 30వ వార్డును చెత్త రహిత డివిజన్ గా నిలబెట్టడమే లక్ష్యమని కౌన్సిలర్ దండి శ్రీజ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా డివిజన్లో చేపట్టిన




పారిశుద్ధ్య పనులను వేకువ జామునే పరిశీలించారు. అలాగే వార్డుల్లోని ప్రజలతో మాట్లాడుతూ చేపట్టాల్సిన పనుల గురించి తెలుసుకొని దగ్గరుండి వర్కర్స్ తో చేపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పారిశుద్ధ్యంలో నెంబర్ వన్గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం స్థానిక సంస్థల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. డివిజన్లో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. రోడ్లు, కాల్వలు శుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షణను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. ప్రజలు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో సహకరించాలని కోరారు.ప్రతి వీధిలో క్రమం తప్పకుండా చెత్త సేకరణ జరగేలా చర్యలు తీసుకుంటామని, కాల్వలు, డ్రైనేజీలు తరచూ శుభ్రం చేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. డివిజన్ను పరిశుభ్రంగా ఉంచి ఆదర్శంగా నిలిపేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, కిరణ్ స్థానిక కాలనీల సభ్యులు , పారిశుద్ధ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# రావెళ్ళ కృష్ణారావు-మాలతి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

## మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ఆశీస్సులు

## దంపతులకు పలువురు నాయకులు, మిత్రుల శుభాకాంక్షలు

నేలకొండపల్లి, మార్చి 12 ప్రజా జ్యోతి: మండలం లోని మోటపురం కు చెందిన సొసైటీ మాజీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ళ కృష్ణారావు, మాలతి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దంపతులు కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి



వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు మాట్లాడుతూ రావెళ్ళ కృష్ణారావు, మాలతి దంపతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ జీవితం ఆనందంగా కొనసాగాలని ఆశీర్వదించారు. కాగా ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, మిత్రులు, బంధువులు ,దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టు కు పెంటమల్ల కోటయ్య, పోలంపల్లి నాగేశ్వరరావు, మల్లెబోయిన ఉపేందర్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, తేజవత్ గిరి నాయక్ కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు

అశ్వాపురం, మార్చి, 12, ప్రజా జ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని మల్లెల మడుగు గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ను అశ్వాపురం మండల పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల భద్రత డ్రగ్స్ కు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా "నషాముక్తు తెలంగాణ "( డ్రగ్స్ రహిత తెలంగాణ) సాదనే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నార్కోటిక్ డీ ఎస్పీ బీ.రమేష్, సీఐ అశోక్ రెడ్డి, ఏఎస్సై రామచంద్రా రెడ్డి, సర్పంచ్ మచ్చా నరసింహారావు, ఉప సర్పంచ్ గాడిద మహేష్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

# రంజాన్ ను సంతోషంగా నిర్వహించుకోవాలి

## రంజాన్ తోపా కిట్ల పంపిణీ చేసిన చైర్మన్ సీతారాములు

నేలకొండపల్లి, మార్చి 12 ప్రజా జ్యోతి: రంజాన్ పండుగ ను ముస్లిం లు సంతోషంగా జరుపుకోవాలని నేలకొండ



పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వం సరఫరా చేసిన రంజాన్ కిట్ల ను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... అన్ని పండుగ లను అందరూ ఘనంగా నిర్వహించుకోవాలని ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందని అన్నారు. పవిత్రమైన రంజాన్ మాసం ను ఘనంగా నిర్వహించుకునేందుకు రంజాన్ ఈద్ ముబారక్ తోపా కిట్ల ను అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని మతాలను ప్రభుత్వం గౌరవిస్తుందని పేర్కొన్నారు. ముస్లిం లకు తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కి ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, జీపీవో షేక్ జానిమియా, కడియాల నరేష్, షేక్ ఖాసింసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందేలా ప్రజా ప్రతినిధులు పని చేయాలి

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## శిక్షణ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలి.. గ్రామ పంచాయతీ నిధులను ప్రణాళిక బద్ధంగా వినియోగించాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఫలానా నాయకుని హయంలో మా ప్రాంతం బాగా అభివృద్ధి చెందిందని ప్రజల మన్ననలు పొందేలా ప్రజా ప్రతినిధులు పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల




మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గురువారం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, మునిసిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు, ఇతర ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి, రాష్ట్ర కేబినెట్ ఆలోచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని,ప్రజల కోసం రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన లబ్ధిదారు లకు అవి చేరేలా చూడాలని తెలిపారు.డబ్బు సంపాదించడం కోసం ప్రజా ప్రతినిధులు ఎవరు రాజకీయంలోకి రాలేదని అన్నారు.సర్పంచ్ నుంచి కలెక్టర్ వరకు ప్రజలకు సేవ చేసే అవకాశం భగవంతుడు మనకు అందించారని, మనం అధికారంలో ఉన్న సమయంలో గ్రామంలో మంచి అభివృద్ధి జరిగింది, మంచి పనులు జరిగాయనే మంచి పేరు సంపాదించాలని తాపత్రయ పడతామని మంత్రి అన్నారు.ఓట్లు వేసిన ప్రజలకు మంచి చేయాల్సిన బాధ్యత మనపై నేడు ఉందని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం కొంత సమయం కేటాయిస్తే క్షేత్రస్థాయిలో మంచి మార్పు కనిపిస్తుందని అన్నారు.పాలక వర్గాలు లేక గ్రామాలకు నిధులు రాలేదని, గత నెలన్నర కాలంలో పెద్ద ఎత్తున నిధులు విడుదల అయ్యాయని,మార్చి 31 లోపు మరిన్ని నిధులు విడుదల అవుతాయని మంత్రి తెలిపారు.ప్రతి గ్రామానికి జనాభా ఆధారంగా 5 లక్షల నుంచి 60 లక్షల రూపాయల వరకు నిధులు విడుదల అయ్యాయని, ఈ నిధులు ప్రణాళికా బద్ధంగా వినియోగించుకోవాలని అన్నారు. చట్ట పరిధిలో నిధులను సద్వినియోగం చేయాలని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా కాపలాదారుగా ఉండాలని తెలిపారు.పేద ప్రజలకు నిరంతరం మంచి చేసే విధంగా,రాజకీయాలక తీతంగా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని,ప్రస్తుతం గెలిచిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం పని చేయాలని కోరారు. ప్రతి ప్రాంత అభివృద్ధికి పార్టీలకతీతంగా తన సహకారం ఉంటుందని ఆయన తెలిపారు.రాబోయే వేసవిలో త్రాగునీటి సమస్య ఏ గ్రామంలో లేకుండా ఉండే విధంగా అధికారులు,నూతన ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు. గ్రామ పంచాయతీకి విడుదలైన నిధులు సద్వినియోగం అయ్యే విధంగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు తెలిపారు.గ్రామాలలో సమస్యలు కేవలం డబ్బుతో మాత్రమే పరిష్కారం కావని అన్నారు. సిసి రోడ్ల,డ్రైయిన్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టడం చాలా కీలకమని అన్నారు. గ్రామాలలో నిర్మించే నూతన రోడ్లు, డ్రైయిన్ సమయంలో అధికారులు ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ అధికంగా ఉండాలని, ఎక్కడ కూడా మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు.ప్రజలతో నిరంతరం ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటూ సమయ స్ఫూర్తితో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని అన్నారు. నేటి శిక్షణ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు సరిగ్గా వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేసేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయడం కీలకమని తెలిపారు. 99 రోజుల కార్యక్రమం పై స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేడు ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజా ప్రతినిధులకు గుర్తింపు కార్డులు,99 రోజుల కార్యక్రమంపై మెటీరియల్ అందించామని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు 10 థీమ్స్ లో చేపట్టే



ప్రోగ్రాంలలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం, ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలైన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనుల అమలు గురించి అవగాహన, పంచాయతీ,మున్సిపల్ చట్టాల గురించి కూడా శిక్షణ అందిస్తామని కలెక్టర్ తెలిపారు.నేటి శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటే క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు.ఇంటారాక్టివ్ సెషన్ లాగా నేటి శిక్షణ కార్యక్రమం ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్, పట్టణ ప్రాంత ప్రజా ప్రతినిధులకు విధి నిర్వహణ, ప్రభుత్వ ముఖ్యమైన కార్యక్రమాలు ప్రజలకు అందించేందుకు ఉన్న నిబంధనలు విధివిధానాల గురించి తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో 99 రోజుల కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి తమ గ్రామం,మున్సిపల్ వార్డు,డివిజన్ పరిధిలో నిబంధనల ప్రకారం బాగా పనిచేసి జాతీయస్థాయిలో ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, పంచాయతీ రాజ్ డిప్యూటీ కమీషనర్, జిల్లా ప్రత్యేక అధికారిణి విద్యాలత, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ రాంబాబు, డిఆర్డిఓ కె.శ్రీరామ్,సిపిఓ ఏ. శ్రీనివాస్,డివైఎస్ఓ సునీల్ రెడ్డి,డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రామారావు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.విజయలక్ష్మి, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు నాయక్, ఎంపీడీఓలు,సంబంధిత అధికారులు,సర్పంచులు,మునిసిపల్ చైర్ పర్సన్లు, వార్డు కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు ఇల్లందుపై మమకారం ఎందుకో..!

## రెస్టారెంట్స్, హోటల్స్ ఎందుకు తనిఖీ చేయరూ?

## ఆగని డోమెస్టిక్ సిలిండర్ల వినియోగం!

## అధికారుల పరోక్ష సహకారం ఉందనే ధైర్యమా?

## కానరాని కమర్షియల్ సిలిండర్లు!

## అసలు డొమెస్టిక్ సిలిండర్లు ఎక్కడి నుంచి వస్తున్నాయో?

## ఎవరు సరఫరా చేస్తున్నారో!

## నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు వాడొచ్చా!


## అధికారుల మౌనం వెనుక ఆంతర్యమేమిటో?

## జిల్లా అధికారులు స్పందించరూ!

ఇల్లందు, మార్చి 12, ప్రజాజ్యోతి: ఇల్లందు రెస్టారెంట్స్, హోటల్స్ లపై స్థానిక అధికారులకు ఎందుకంత మమకారమో అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది. అసలు ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతి రెస్టారెంట్, హోటల్ లలో తప్పనిసరిగా కమర్షియల్ సిలిండర్ వాడాలి. కానీ సదరు రెస్టారెంట్స్, హోటల్స్ నిర్వాహకులు నిబంధనలను తుంగలో తొక్కి డొమెస్టిక్ సిలిండర్లను వినియోగించడం కండ్లకు కనిపిస్తుంది. ఇంతలా డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం కొనసాగుతుంటే వాటిని అదుపు చేయాల్సిన సంబంధిత పౌరసరఫరాల శాఖ



అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక పలు అనుమానాలకు ఆజ్యం పోస్తుందనే చెప్పొచ్చు. హోటల్స్, రెస్టారెంట్ లలో సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు ఎలాంటి తనిఖీలు చేయరనే ధీమాలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. మరి ముఖ్యంగా రెస్టారెంట్స్, హోటల్స్ లకు డొమెస్టిక్ సిలిండర్లు ఎవరు సరఫరా చేస్తున్నారో తెలియాల్సి ఉంది. సాధారణంగా ప్రతి గ్యాస్ ఏజెన్సీకి సంబంధించిన ఖాతాదారుల వివరాల ప్రకారం సిలిండర్లను సరఫరా చేయడం జరుగుతుంది. కానీ వినియోగదారులు ప్రతి నెలకు ఒక సిలిండర్ వాడకపోవడం వల్ల వాటిని ఇలా హోటల్స్, రెస్టారెంట్స్ లకు తరలిస్తున్నట్లు సమాచారం. ప్రతిరోజు ఉదయం సుమారుగా 7 గంటలలోపే రెస్టారెంట్స్, హోటల్స్ లకు డొమెస్టిక్ సిలిండర్లు రవాణా అవుతున్నాయనేది పక్కా సమాచారం. కొన్ని గ్యాస్ ఏజెన్సీల వద్ద పనులు నిర్వహించే వ్యక్తులు రెస్టారెంట్స్, హోటల్స్



నిర్వాహకులకు నేరుగా ఫోన్ చేసి సిలిండర్లు ఏమైనా అవసరం పడతాయా అని వాకప్ చేసి మరి సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఇంతలా కమర్షియల్ సిలిండర్లకు బదులు డొమెస్టిక్ సిలిండర్ల వినియోగిస్తున్నట్లు సంబంధిత శాఖ అధికారులకు తెలిసినప్పటికీ ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటో అర్థం కానీ పరిస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు హోటల్స్, రెస్టారెంట్స్ నిర్వాహకులతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని నెలవారీగా మామూలు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నట్లు ఇల్లందులో జోరుగా ప్రచారం జరుగుతుంది. అందువల్లనే రెస్టారెంట్స్, హోటల్స్ వైపు చూడకపోవడం ఆ ప్రచారానికి మరింత బలం చేకూరుతుందనే చెప్పొచ్చు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ సిలిండర్లకు బదులుగా డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్న రెస్టారెంట్స్, హోటల్స్ లపై స్థానిక అధికారులకు సమాచారం లేకుండా ఉన్నతాధికారులు ఆకస్మిక దాడులు జరిపితే వందల కొద్ది డొమెస్టిక్ సిలిండర్లు బయటపడటం జరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులకు సంబంధం లేకుండా ఉన్నతాధికారులు చొరవ చూపి ఆ దిశగా ముందుకు సాగి కమర్షియల్ సిలిండర్లను వాడకుండా డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న రెస్టారెంట్స్, హోటల్స్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ఆకస్మికంగా తనిఖీలు చేస్తాం: జి శివ కుమార్, సివిల్ సప్లై డిటి, ఇల్లందు**

ఇల్లందులోని హోటల్స్, రెస్టారెంట్ లలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నట్లు సమాచారం ఉంది. త్వరలోనే హోటల్స్, రెస్టారెంట్ లలో ఆకస్మికంగా తనిఖీలు చేపడతాం. డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్నట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. హోటల్స్, రెస్టారెంట్ లలో తప్పనిసరిగా కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వాడాలి. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో హోటల్స్, రెస్టారెంట్ లలో తనిఖీలు చేపట్టడం జరుగుతుంది. ముఖ్యంగా గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ సిలిండర్ల కొరతలేదని, వినియోగదారులకు కావలసిన సిలిండర్లు అందుబాటులో ఉన్నాయి. వినియోగదారులు ఆందోళన చెందవద్దు.

# ఆరోగ్యవంతమైన సమాజం రైతులతోనే సాధ్యం

## రైతు శిక్షణ కేంద్రం అధికారి అరుణకుమారి

నేలకొండపల్లి, మార్చి 12 ప్రజా జ్యోతి: ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు రైతులతోనే సాధ్యమని ఖమ్మం రైతు శిక్షణ కేంద్రం అధికారి అరుణకుమారి పేర్కొన్నారు. మండలం కేంద్రంలోని రైతు వేదిక లో గురువారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆమె మాట్లాడారు...వ్యవసాయ విధానం ను బట్టి ఆరోగ్యం ఉంటుందని అన్నారు. రైతాంగం సేంద్రియ వ్యవసాయం పై దృష్టి సారించాలని సూచించారు. నేలకొండపల్లి రైతాంగం వ్యవసాయం లో వచ్చే మార్పుల ను అమలు చేయటంతో ముందుంటారని పేర్కొన్నారు. రైతాంగం విచక్షనార హితంగా మందులు . వాడొద్దని సూచించారు. సేంద్రియ ఎరువులను వినియోగించాలని సూచించారు. వాటి వలన కలిగే ప్రయోజనాలను పొందాలని సూచించారు. రసాయన ఎరువులు వాడకం వలన కలుషిత మైన అహారం ను తింటున్నారని అన్నారు. సమాజం లో భద్రత కలిగిన ఆహారం ను అందించే ఏకైక వ్యక్తి రైతు అన్నారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుని సేంద్రియ సాగు ను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం అధికారిణి అరుణజ్యోతి, మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో లు అవినాష్, అరవింద్, శిరిషా, ఈశ్వరీ, రైతు ప్రతినిధులు చింతనిప్పు సైదులు. బాజా నాగేశ్వరరావు, మంకెన వెంకటేశ్వరరావు, రామకృష్ణ, దుంపల సుధాకర్, దేశబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం

భద్రాచలం, మార్చి 12,ప్రజాజ్యోతి : భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో గురువారం




స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, యజ్ఞోపవీతదారణ, జీలకరబెల్లం, మాంగల్యాదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు.

# బస్సు,జీపు ఢీకొని ఒకరు మృతి

## –బాలుడికి తీవ్ర గాయాలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 12 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద హెచ్పి పెట్రోల్ బంక్ సమీపంలో 167 జాతీయ రహదారిపై కేఏ 57 ఎఫ్ 3898 నెంబర్ గల కర్ణాటక ఆర్టీసీ అంబారీ బస్సు, కమాండర్ జీపు ఢీకొని ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇట్టి రోడ్డు


ప్రమాదంలో జీపులో ఉన్న దండుకు చెందిన చిన్నరెడ్డి (36) అనే వ్యక్తి తీవ్ర గాయాలతో జీపు డ్రైవింగ్ సీట్లో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందగా,అభినందన్ అనే 7 సంవత్సరాల బాలుడికి బలమైన గాయాలు కావడంతో పరిస్థితి విషమించగా మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ ఆస్పత్రికి తరలించారు.

దండుకు చెందిన చిన్న రెడ్డి తన కుమారుడితో కలసి తన కమాండర్ జీపులో మఖ్తల్ పట్టణానికి వెళ్లి పనులు ముగించుకొని తండ్రి కొడుకు జీపులో తిరిగి ఇంటికి వెళ్తుండగా అదే సమయంలో హైదరాబాద్ నుండి మంగళూరుకు వెళ్తున్న కేఏ 57 ఎఫ్ 3898 నెంబర్ గల కర్ణాటక ఆర్టీసీ అంబారీ బస్సు మఖ్తల్ పెద్ద చెరువు కట్ట సమీపంలో ఎదురుగా వచ్చి జీపును ఢీకొట్టడంతో చిన్నారెడ్డి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా చిన్నారెడ్డి కుమారుడు అభినందన్ కు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిన్నారెడ్డి కుటుంబానికి న్యాయం జరగాలని కాలనీవాసులు కుటుంబ సభ్యులు 167 రహదారిపై మృతదేహంతో బైఠాయించి ఆందోళన చేపట్టారు.

## పేదవాడికి మెరుగైన వైద్యం అందాలి

**మొదటిపేజీ తరువాయి..**

నాణ్యమైన విద్య, వైద్యం సామాన్యుడికి చేరినప్పుడే అసలైన ప్రగతి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'వైద్యం యాంత్రికంగా ఉండకూడదు.. అది మానవత్వంతో కూడిన సేవగా ఉండాలి' అనే నినాదంతో కాంగ్రెస్ సర్కార్ కీలక అడుగులు వేస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ పటంలో నిలవడానికి గత పాలకులు ఎంతో కృషి చేశారు అని అన్నారు. హైదరాబాద్‌లో మెడికవర్ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ' నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, పీవీ నరసింహారావుల సరళీకరణ విధానాలు హైదరాబాద్ అభివృద్ధికి బీజం వేశాయి. ఉమ్మడి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో హైటెక్ సిటీ పూర్తి కావడంతో నగరం ఐటీ హబ్‌గా రూపాంతరం చెందింది.

## ఘనంగా తిరుపతమ్మ - అంకమ్మ తల్లుల 16 రోజుల పండుగ

### సంప్రదాయబద్ధంగా మహిళల బోనాల ఊరేగింపు

### పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు

**చింతలపాలెం, మార్చి 12 (ప్రజా జ్యోతి):** చింతలపాలెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి, అంకమ్మ తల్లి ఆలయంలో 16 రోజుల పండుగ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. 16 రోజుల పండుగలో భాగంగా గురువారం మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. సంప్రదాయబ




ద్ధంగా అలంకరించిన బోనాలను మహిళలు తలపై మోసుకుని మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పులు, మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాలతో మండల కేంద్రం అంతా భక్తి వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణానికి భారీ సంఖ్యలో భక్తులు చేరుకుని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పండుగలో భాగంగా ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక వేడుకలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తన్నీరు శివ, ధర్మకర్తలు తన్నీరు కొండ, భీమిశెట్టి సత్యనారాయణ, భూక్యా మోతీరాం, యరగాని వెంకటేశ్వర్లు, తోడేటి కృష్ణంరాజు, బాణావత్ రమణ నాయక్, చిత్తలూరి లాలయ్య, కారింగుల బ్రహ్మయ్య, మామిడి గోపి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 192 ఎకరాల అసైన్డ్ భూమిపై కబ్జా యత్నం..!

## ప్రభుత్వ భూములపై బడా నేతల కన్ను – రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యమా..?

వికారాబాద్ ప్రతినిధి, మార్చి12(ప్రజా జ్యోతి): జిల్లాలో ప్రభుత్వ భూములపై కబ్జాల ఆరోపణలు నిరంతరం ప్రజలలో వినిపిస్తున్న రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందా అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. వికారాబాద్ మండలం సిద్దులూరు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్–176లో ఉన్న సుమారు 192 ఎకరాల అసైన్డ్ భూమిపై కబ్జా చేసేందుకు కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రభావశీలులు భారీ స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు స్థానికుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. సర్వే నెంబర్–176లో మొత్తం 222.20 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, అందులో నుంచి భూమిలేని దళిత, గిరిజన రైతులకు సాగు, నివాస అవసరాల కోసం 192.13 ఎకరాలను ప్రభుత్వం అసైన్ చేసింది. అదే సమయంలో పదవీ విరమణ పొందిన 10 మంది సైనికులకు సుమారు 36 ఎకరాల భూమి కేటాయించగా, వారు ఆ భూములను తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విక్రయించినట్లు సమాచారం. ఆ భూములను ఆధారంగా చేసుకుని పక్కనే ఉన్న సుమారు 147 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా కబ్జా చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత ఐదు నుంచి ఆరు సంవత్సరాలుగా కొందరు ప్రభావశీలులు స్థానిక నాయకులను ప్రభావితం చేసి భూమి చుట్టూ కంచె వేసి కబ్జాకు యత్నించారని చెబుతున్నారు. ఇక కొందరు రైతులకు స్వల్ప మొత్తంలో డబ్బులు ఇచ్చి 99 సంవత్సరాల లీజు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు బాధిత రైతుల వారసులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ఏర్పాటుకు తర్వాత భూముల ధరలు పెరగడంతో రైతుల వారసులు తమ భూములను తిరిగి పొందేందుకు ప్రయత్నించడంతో వివాదాలు తలెత్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు కూడా నమోదైనట్లు సమాచారం. ఈ విషయంపై స్పందించిన వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, అసైన్డ్ భూములపై 99 సంవత్సరాల లీజు చట్టబద్ధం కాదని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అసైన్డ్ భూమిని వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించాలే గానీ ఇతర నిర్మాణాలు అనుమతించబోమని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా అదే ప్రాంతంలో "హోటల్స్ అండ్ రిసార్ట్స్" పేరుతో సుమారు 5 ఎకరాల్లో అనుమతులు లేకుండానే నిర్మాణాలు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులకు దరఖాస్తు చేసినప్పటికీ రహదారి సౌకర్యం లేదని అధికారులు అనుమతులు రద్దు చేసినప్పటికీ పనులు మాత్రం ఆగలేదని తెలుస్తోంది. సంబంధిత శాఖలను ప్రశ్నించగా తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని, ఫిర్యాదు వస్తే తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ భూముల రక్షణలో రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తుందా? అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.



## కాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం

**మొదటిపేజీ తరువాయి..**

పాల్పడేందుకు ప్రయత్నించాడు. వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమవడంతో.. ఫరూక్ సురక్షితంగా బయటపడ్డారు. 20 ఏళ్లుగా తాను ఫరూక్‌ను చంపాలనుకుంటున్నానని నిందితుడు పోలీసులతో పేర్కొన్నాడు. బుధవారం జమ్మూ శివార్లలోని హోటల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు ఫరూక్ అబ్దుల్లా హాజరయ్యారు. ఆయనతో పాటు జమ్మూకశ్మీర్ డిప్యూటీ సీఎం సురీందర్ ఛౌదరీ కూడా ఉన్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి వెనక నుంచి ఫరూక్‌పై పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకీతో కాల్చేందుకు ప్రయత్నించాడు. అక్కడ ఉన్నవారు వెంటనే అతడిని పట్టుకొని చితకబాదారు. దీనికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు కూడా తాజాగా వెలుగులోకి వచ్చాయి. నిందితుడు జమ్మూకి చెందిన 63 ఏళ్ల కమల్‌సింగ్ జమ్వాల్‌గా పోలీసులు గుర్తించారు. జమ్మూలో దుకాణాలు నడుపుతోన్న కమల్ విచారణ సమయంలో కీలక విషయాలు వెల్లడించాడు. గత 20 ఏళ్లుగా తాను ఫరూక్ అబ్దుల్లాను చంపాలనుకుంటున్నానని పేర్కొన్నాడు. ఇది తన వ్యక్తిగత అజెండాగా వెల్లడించాడు. కాల్పులకు ఉపయోగించిన తుపాకీకి లైసెన్స్ ఉన్నట్లు తెలిపాడు. ఘటన సమయంలో నిందితుడు మద్యం మత్తులో ఉన్నాడని పోలీసులు పేర్కొన్నారు. తుపాకీని స్వాధీనం చేసుకున్నామని, ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తన తండ్రిపై జరిగిన హత్యాయత్నంపై జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందించారు. లోడ్ చేసిన తుపాకీతో తన తండ్రిని ఓ వ్యక్తి కాల్చేందుకు ప్రయత్నించాడని పేర్కొన్నారు. అయితే, భద్రతా సిబ్బంది అప్రమత్తతతో అది విఫలమైందన్నారు. ఫరూక్‌కు జెడ్ ప్లస్ భద్రత ఉన్న విషయాన్ని ఒమర్ ప్రస్తావించారు. ఇంత భద్రత ఉన్నా.. నిందితుడు అంత దగ్గరగా ఎలా రాగలిగాడని ప్రశ్నించారు. ఇక, భద్రతా వైఫల్యం కారణంగానే ఈ ఘటన చోటుచేసుకుందని ఉప ముఖ్యమంత్రి ఛౌదరి పేర్కొన్నారు.

## 16నుంచి ఒంటిపూట బడులు

**మొదటిపేజీ తరువాయి..**

మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు జరుగుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం 12:30 గంటలకు భోజనం వడ్డించిన తర్వాత విద్యార్థులను ఇంటికి పంపిస్తారు. టెన్త్ ఎగ్జామ్స్ జరిగే స్కూళ్లలో షెడ్యూల్ మారుతుంది. అక్కడ మధ్యాహ్నం 1:00 గంట నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా యధావిధిగా ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు విద్యార్థులకు వేసవి సెలవులు ఉండనున్నాయి. తిరిగి 2026-27 విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానుంది. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

## వేతన బిల్లు మంజూరు లంచం

### ఎసిబికి చిక్కిన సీనియర్ అసిస్టెంట్

యాదాద్రి భువనగిరి,మార్చి12(ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగికి రావలసిన వేతన బిల్లుల కోసం లంచం తీసుకున్న ట్రెజరీ సీనియర్ అసిస్టెంట్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎండీ ఖదీర్ విడదల వారిగా ఫోన్ పే ద్వారా రూ. 15 వేలు లంచం తీసుకున్నాడు. అధికారి అవినీతిపై బాధితుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. అనంతరం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఖదీర్ ఇంటిపై ఏసీబీ అధికారులు గురువారం మోత్కూర్‌లోని ఎస్‌టీవో కార్యాలయంపై దాడులు చేసి సోదాలు నిర్వహించారు. 38 రోజులకు సంబంధించిన వేతనం రూ. 1,09,384 కోసం బాధితుడు అధికారులను సంప్రదించగా తొలి విడతగా ఖదీర్ స్నేహితుడు నిరంజన్ అకౌంట్‌లోకి రూ.5 వేలు ట్రాన్స్‌ఫర్ చేయించాడు.

### ఉస్మానియా విశ్వవిద్యాలయం

## తెలంగాణకు ఐకాన్

**మొదటిపేజీ తరువాయి..**

ప్రత్యేక గుర్తింపు తెచ్చిందన్నారు. అందుకు కొనసాగింపుగా 1929 లో విశ్వవిద్యాలయం సౌజన్యంతో ప్రారంభం అయిన ఇంజినీరింగ్ కళాశాల యావత్ భారతదేశంలోనే అత్యంత ప్రాశస్త్యమైన కళాశాలలలో ఆరవ స్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు. అంతటి ప్రఖ్యాతి గాంచిన విశ్వవిద్యాలయం అభివృద్ధికీ ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించడమే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకంగా 1,000 కోట్లు నిధులు మంజూరు చేయడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం చారిత్రాత్మక ఘట్టంగా ఆయన అభివర్ణించారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దాలి అన్నదే ప్రభుత్వ సంకల్పం అని అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. విశ్వవిద్యాలయంలో అవసరమైన అధ్యాపకుల భర్తీ విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో చర్చించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇక్కడి నుండి ఎంతో మేధో సంపద ఉత్పత్తి అయిందని ఆ మేధస్సు ప్రపంచ స్థాయిలో అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. సిలికాన్ వ్యాలీలో పనిచేస్తున్న మెజారిటీ ఇంజినీర్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండే ఎదిగిన వారు అని,అంతే గాకుండా గల్లీ నుండి డిల్లో స్థాయికి ఎదిగిన నేతలు,క్రీడాకారులు,ఉన్నత పదవులు చేపట్టిన వారి అడుగులు ఇక్కడి నుండే మొదలు అయ్యాయని ఆయన చెప్పారు. అటువంటి విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్ర ఉద్యమంలో అగ్రభాగాన నిలుచోవడమే కాకుండా విద్యార్థులు చేసిన త్యాగాలు ఇక్కడ ప్రస్తావనర్హమే అని భావిస్తున్నానని ఆయన చెప్పారు. ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలలో కుడా భాగస్వామ్యం కావాలని ఆయన ఉద్బోధించారు. ఇంజినీరింగ్ విభాగం గురుంచి ఆయన ప్రస్తావిస్తూ తెలంగాణా రాష్ట్ర అభివృద్ధిలో ఇంజినీరింగ్ విభాగం ముఖ్య భూమిక పోషిస్తుందని ఆయన చెప్పారు. నిజాంసాగర్, నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి భారీ ప్రాజెక్టులతో పాటు ఎస్.ఎల్.బి.సి, దేవాదుల వంటి ఆధునిక ప్రాజెక్టులు ఇంజినీరింగ్ ప్రతిభకు అద్దం పడుతున్నాయన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగము విద్యార్థులకు ప్రాక్టికల్స్ పాఠాలుగా ఉపయోగ పడుతాయని ఆయన చెప్పారు. భవిష్యత్లో స్థిరమైన అభివృద్ధి,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, జలవనరుల సమగ్ర నిర్వహణ తో పాటు చెక్ డ్యామ్ ల పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా అశోక్ ముస్తాపురే

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 12, (ప్రజా జ్యోతి) బిజెపి తెలంగాణ రాష్ట్ర అధి కార ప్రతినిధిగా ఆదిలాబాద్ జిల్లా నుంచి అశోక్ ముస్తాపూ రే ను



నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామ చంద్రరావు ఉత్తర్వులు జారీ చేశారు. మొట్ట మొదట తెలు గుదేశం పార్టీలో రాజకీయ ఆరంగేట్రం చేసిన ముస్తాపురే అశోక్ తెలుగుదేశం పార్టీ తర పున ఇచ్చోడ జెడ్పి టిసిగా పో టీ చేసి గెలుపొందారు. ఆ త ర్వాత ఆయన తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు. బి ఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం అ నంతరం ఆ పార్టీలో చేరి తెలం గాణ ఉద్యమంలో కీలకంగా చురుకుగా పని చేశారు. తె లంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏ ర్పడిన అనంతరం కొన్ని రోజు లు బిఆర్ఎస్ పార్టీలో నూ ప నిచేశారు. గత అసెంబ్లీ ఎన్ని కల ముందు ఆయన బిజెపి లో చేరారు. బిజెపిలో తనదైన ముద్ర వేసుకుంటున్నారు. పార్టీ కార్యకలాపాలలో విస్తృతంగా పాల్గొంటూ పార్టీ పటిష్టతకు తనవంతుగా కృషి చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఆదిలాబాద్ ఇన్చార్జిగా కొనసాగి ఎమ్మెల్యే పాయల్ శంకర్ గెలుపుకు ఆయన విశేష కృషి చేశారు అనంతరం జరిగిన పార్లమెంటు ఎన్నిక ల్లోను ఆయన ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జిగా వ్యవ హరించి ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ గెలుపుకు కృషి చేశారు. దీంతో పార్టీ అధిష్టానం గుర్తిం చి ఆయనకు తెలంగాణ రా ష్ట్ర అధికార ప్రతినిధిగా నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేసిం ది. తనపై



విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన బిజె పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షు లు రామచంద్రారావు కుఅశోక్ ముస్తాపూరే హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ పెద్దలు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఎంపీ గోడెం నగేష్, ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంక ర్ తో పాటు పార్టీ పెద్ద లంద రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తరపున ప్రజ ల సమస్యలపై గళం వినిపి స్తూ, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృ షి చేస్తానని ఆయన పేర్కొన్నా రు.పార్టీ నాయకత్వం ఇచ్చిన ఈ బాధ్యతను పూర్తి స్థాయి లో నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటానని అశోక్ ముస్తాపూరే తెలిపారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967